RNI NO .TGTEL/25/A4366

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో
పని చేయుటకు నియోజకవర్గాలవారీగా
విలేకరులు కావలెను వాట్సాప్ నెం:
9959812941-9949356387

PUBLISHED: TELANGANA సంపుటి :01 సంచిక :01 సోమవారం 08 డిసెంబర్ ,2025 ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ పేజీలు: 08 వెల :05/-

## కార్మికుల మెడపై నాలుగు లేబర్ కోడ్ల కత్తి


4లో

## విద్యార్థిని స్కూలుకు పంపడంలేదని ఇంటిముందు ధర్నా!


2 లో

## జిల్లెల్లగడ్డ చెక్‌పోస్ట్ వద్ద పెను ప్రమాదం.. పోలీస్ జీప్‌ను ఢీకొట్టి లారీ బోల్తా..



2 లో

## మేడారంలో కిక్కిరిసిన భక్తజనం.. బారులు తీరిన వాహనాలు


2 లో

## ఆ పరీక్షను వెంటనే వాయిదా వేయాలి.. ప్రభుత్వానికి కల్వకుంట్ల కవిత సూచన


2 లో

## ఎక్కడ ఉగ్రవాద కార్యకలాపాలు జరిగిన మూలాలు హైదరాబాద్‌లోనే..


2 లో

## హనుమంతుడికి అసదుద్దీన్ ఒవైసీ హారతి


2 లో

## అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు మాజీమంత్రి హరీష్‌రావు లేఖ


2 లో

## పాకిస్తాన్ పొగడ్తలు, ఖతార్ డబ్బుకు ట్రంప్ పడిపోయాడా.?

## భారత్-యూఎస్ మధ్య ఉద్రిక్తతలకు ఇదే కారణమా?


2 లో

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అసమర్థత కారణంగా భారత్, రష్యాలు మరింత దగ్గర అవుతున్నాయని పెంటగాన్ మాజీ అధికారి మైఖేల్ రూబిన్ అన్నారు. పుతిన్ పర్యటన తర్వాత ఈ మాజీ అమెరికా అధికారి నోటి నుంచి ఈ మాటలు వచ్చాయి. ట్రంప్ చర్యల వల్ల వాషింగ్టన్, న్యూఢిల్లీ మధ్య సంబంధాలు తారుమారయ్యాయని, దీనికి అమెరికా పౌరులు కూడా ఆశ్చర్యపోతున్నారని ఆయన అన్నారు. పాకిస్తాన్ పొగడ్తలు లేదా లంచం వల్ల ఇది జరిగిందా? అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

"భారత్‌తో సంబంధాలు దెబ్బతినేలా ట్రంప్‌ను ఏ కారణాలు ప్రోత్సహించాయని చాలా మంది అమెరికన్లు ఇప్పటికీ ఆశ్చర్యపోతున్నారు. బహుశా పాకిస్తాన్ పొగడ్తలు, టర్కీ, ఖతార్, దాని మద్దతుదారులు డొనాల్డ్ ట్రంప్‌కు లంచాలు ఇచ్చారు. ఇది రాబోయే దశాబ్ధాల్లో అమెరికాను వ్యూహాత్మకంగా ముంచెత్తే ఒక వినాశకరమైన లంచం" అని రూబిన్ అన్నారు. రష్యా చమురు కనుగోలు చేస్తున్న భారత్‌కు ఉపదేశాలు ఇవ్వడం ద్వారా అమెరికా కపటంగా వ్యవహరిస్తోందని, ఇదే అమెరికా రష్యాతో సంబంధాలు పెట్టుకుందని చెప్పారు.

## దారుణం.. తల్లిని రోడ్డుపై వదిలేసిన ఇద్దరు కొడుకులు


2 లో

తల్లిని రోడ్డుపై వదిలేసిన ఉదంతం జగిత్యాల జిల్లాలో చోటు చేసుకుంది. నేను వస్తా ఆర్డీఓ ఆఫీస్‌కి నువ్వు వేళ్ళు అంటూ చిన్న కొడుకు తల్లిని ఆటోలో ఎక్కించాడు. సాయంత్రమైనా ఇద్దరు కొడుకులు రాలేదు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తిండి నీళ్లు లేక చలిలో వణుకుతూ అక్కడే ఉండిపోయింది ఆ వృద్ధురాలు.. వృద్ధాప్యంలో అండగా ఉండాల్సిన కొడుకుల ఇలా వదిలేయం అందరినీ కంటతడి పెట్టించింది. చలికిలో వణుకుతు ఆ తల్లి ఆశ్రయం కోసం ఆర్డీఓ కార్యాలయం ఎదుట వేచి ఉండిపోయింది. ఆర్డీవో మధుసూదన్ వివరాలు తెలుసుకొని పెద్ద కొడుకు వద్దకు పంపారు. సోమవారం ఇద్దరు కొడుకులు తన ఎదుట హాజరు కావాలని ఆదేశించారు. అసహాయంగా మారిన వృద్ధురాలి పట్ల స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మల్యాల మండలానికి చెందిన వృద్ధురాలు లక్ష్మికి ఇద్దరు కొడుకులు.. పెద్దోడు కృష్ణ, చిన్నోడు శ్రీనివాసులు. పెద్ద కొడుకు కృష్ణ జగిత్యాలలో స్థిర పడగా, శ్రీనివాస్ మల్యాలలో నివాసం ఉంటున్నాడు.. ఆస్థి పంపకాల్లో శ్రీనివాస్ కు పాత ఇల్లు రాగా, పాత ఇంటిని కూల్చేసి, కొత్త ఇల్లు కట్టుకున్నాడు. తల్లిని ఇంట్లోకి తీసుకెళ్లేందుకు చిన్న కొడుకు శ్రీనివాస్ నిరాకరించాడు.. దీంతో వృద్ధురాలు పెద్ద కొడుకు కృష్ణ వద్ద ఉంది.

## ఇండిగో సమస్య పరిష్కారానికి క్రైసిస్ మేనేజ్మెంట్ గ్రూప్!!



2 లో

ఇండిగో విమానాల రద్దు సమస్యను పరిష్కరించేందుకు ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు సమావేశమయ్యారు. సంక్షోభానికి దారి తీసిన కారణాలపై వారు సమావేశంలో చర్చించారు. సమస్యకు కారణాలేమిటి? అసలెందుకు సమస్య తలెత్తింది? సమస్యకు చూపగల తక్షణ పరిష్కారాలేమిటి అనే అంశంపై సమావేశంలో సమీక్షించారు. వివాదం రోజురోజుకు ముదురుతూ ఉండడంతో సమస్య పరిష్కారం కోసం చైర్మన్, సీఈఓ, బోర్డు సభ్యులతో కలిపి క్రైసిస్ మేనేజ్మెంట్ గ్రూప్ ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. అయితే ఇండిగో విమాన సర్వీసుల పునరుద్ధరణకు ఈ గ్రూప్ చర్యలు తీసుకోనుందని బోర్డు సభ్యులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ప్రయాణికుల టిక్కెట్ సొమ్మును వెనక్కి ఇచ్చేందుకు సంస్థ చర్యలను వేగవంతం చేసినట్లు ఇండిగో డైరెక్టర్ల సమావేశంలో తెలిపారని సంస్థ ప్రకటించింది.

గుత్తాధిపత్యం వల్లనేనా?

రవాణా రంగంలో గుత్తాధిపత్యం ఎన్ని అనర్థాలు దారి తీస్తుందో ఇండిగో వ్యవహారాన్ని చూస్తే అర్థమవుతుందని నిపుణులు అంటున్నారు. కేవలం ఒకే ఒక విమానయాన సంస్థ ఎంత అల్లకల్లోలం సృష్టిస్తుందో స్పష్టమవుతోందని పేర్కొన్నారు. ఇండిగో ఎయిర్లైన్స్ అసమర్థత, అవకతవకలు, నిర్లక్ష్యం , నిరంకుశత్వం అందుకు తాజా నిదర్శనాలుగా అభివర్ణిస్తున్నారు. దేశంలో దాదాపు 1200 విమాన సర్వీసులతో 63 శాతం మార్కెట్ షేర్ తో దేశ, విదేశీ విమానయాన రంగంలో ఇండిగో నిలిచింది. గత ఏడేళ్లుగా దీని విస్తరణ విపరీతంగా పెరిగిపోయినట్లు తెలుస్తోంది. ఇండిగో ఎయిర్ లైన్స్ నిర్వహణ కూడా ఏకపక్షంగా గుత్తాధిపత్యం సాగిపోయిందని అభిప్రాయాలు కూడా ప్రస్తుతం వ్యక్తమవుతున్నాయి.

బాధ్యతారాహిత్యం కూడా!

సమయపాలన లేకపోవడం, ప్రయాణికుల పట్ల బాధ్యతగా వ్యవహరించక పోవడం, విమానయాన రంగంలో పాటించాల్సిన కనీస ప్రమాణాలను కూడా పాటించకపోవడం, బాధ్యత రాహిత్యం ఇలా అన్ని రంగాల్లోనూ ఇండిగో విఫలం అయిందనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

## హిందూ మతం పై కుట్రలు సహించేది లేదు..

## విజయసాయి రెడ్డి సంచలన ట్వీట్



మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన ట్వీట్ చేశారు. హిందువులను మతమార్పిడి చేస్తున్నారు అంటూ ఓ యూట్యూబర్ చేసిన వీడియోను విజయసాయిరెడ్డి ట్విట్టర్ లో షేర్ చేశారు. అంతే కాకుండా హిందూ మతంపై కుట్రలు సహించేది లేదని ఆయన పేర్కొన్నారు. డబ్బు ఆశచూపి మతం మార్చాలని ప్రయత్నిస్తే అటువంటివారికి తగిన రీతిలో బుద్ధి చెప్పి గుణపాఠం నేర్పిద్దామని అన్నారు. గత రెండు దశాబ్దాలుగా జరిగిన మతమార్పిడులపై కమిటీ వేసి ప్రభుత్వం విచారణ జరిపించాలని కోరారు.

దేశం కోసం ధర్మం కోసం హిందువుల్లో ఉన్న అన్ని సామాజిక వర్గాలు ఒక్కటవ్వాలని పిలుపునిచ్చారు. అదే భారతదేశానికి రక్ష.. శ్రీరామ రక్ష అంటూ పేర్కొన్నారు. ఇదిలా ఉంటే గతంలో విజయసాయిరెడ్డి వైసీపీలో ఉన్నారు. ఆయన జగన్ హయాంలో ఆయన ఎంపీగా పనిచేశారు. గత పదేళ్లలో అంటే మాజీ సీఎం జగన్ ప్రభుత్వం కూడా అవుతుంది. దీంతో విజయసాయి వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. గతంలో ఎన్నడూ ఆయన మతాల గురించి మాట్లాడకపోవడం, ఇప్పుడు మత మార్పిడి గురించి మాట్లాడటంతో ఆయన బీజేపీలోకి వెళుతున్నారా అనే అనుమానాలు మళ్లీ మొదలయ్యాయి.

# ప్రపంచం చూపంతా 'ఫ్యూచర్' వైపే

- హైదరాబాద్ అంతర్జాతీయ వేదికగా మారబోతోంది
- తెలంగాణ సంస్కృతి -టెక్నాలజీ కలయికకు నజరానా
- ప్రతిష్టాత్మక గ్లోబల్ సమ్మిట్‌కు మెగా ఏర్పాట్లు
- మంత్రి-నోబెల్ లారియేట్లతో పవర్ ప్యాక్డ్ డే-1
- ఫ్యూచర్ తెలంగాణ దిశగా రెండో రోజు విస్తృత చర్చలు
- 2047 విజన్ డాక్యుమెంట్‌తో సమ్మిట్ గ్రాండ్ కన్క్లూజన్

మిగతా 2 లో

ఈ నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న తెలంగాణ గ్లోబల్ రైజింగ్ - 2025 సమ్మిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గ్లోబల్ సమ్మిట్‌కు దేశ, విదేశాల నుంచి రానున్న ప్రతినిధులను ఆకట్టుకునేందుకు హైదరాబాద్ మహా నగరాన్ని అందంగా ముస్తాబు చేసేందుకు భారీ ఏర్పాట్లు చేస్తోంది. అత్యాధునిక టెక్నాలజీ, ప్రత్యేక ఎట్రాక్షన్స్ మేళవింపుతో జరుగుతున్న ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి.




## హైదరాబాద్‌లో హృదయ విదారకర ఘటన..

### అంత్యక్రియలకు డబ్బుల్లేక మూడు రోజులు మృతదేహంతోనే


2 లో

హైదరాబాద్‌లో హృదయ విదారకర ఘటన చోటు చేసుకుంది. అంత్యక్రియలకు డబ్బులు లేక మృతదేహంలోనే ఓ కుటుంబం మూడు రోజులు గడిపింది. ఈ ఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని షాపూర్ సమీపంలోని ఎన్ఎల్‌బీనగర్ ప్రాంతంలో చోటు చేసుకుంది.

## గోవా రెస్టారెంట్ అగ్ని ప్రమాదంలో పెరిగిన మృతుల సంఖ్య


2 లో

దేశం మొత్తం ఉలిక్కిపడేలా.. గోవాలోని ఓ రెస్టారెంట్ లో జరిగిన అగ్ని ప్రమాద మృతుల సంఖ్య పెరుగుతోంది. శనివారం రాత్రి జరిగిన ఈ ప్రమాదంలో ముగ్గురు పర్యాటకులు సహా స్టాఫ్ సిబ్బంది 23 మంది సజీవ దహనం అయ్యారు. అయితే మంటలను అదుపు చేసిన తర్వాత రెస్టారెంట్ లో మరో ఇద్దరు మృతదేహాలను అధికారులు గుర్తించారు. దీంతో ఈ ఘోర అగ్ని ప్రమాదంలో మృతుల సంఖ్య 25కు చేరింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం..

# విద్యార్థిని స్కూలుకు పంపడంలేదని ఇంటిముందు ధర్నా!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. విద్యార్థిని తల్లిదండ్రులు స్కూలుకు పంపండంలేదని వారి ఇంటిముందు స్కూల్ టీచర్లు, పిల్లలు నిరసనకు దిగారు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం నిమ్మలగూడెంలో చోటు చేసుకుంది. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థి దాదాపు వారం రోజులుగా వెళ్లడంలేదు.

దీనిపై టీచర్లు తల్లిదండ్రులను ప్రశ్నించినా సరైన సమాధానం ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు బాలుడి ఇంటి వద్దకు వెళ్లి బైఠాయించారు. దీంతో సోమవారం నుండి బాలుడిని తప్పకుండా పంపిస్తామని తల్లిదండ్రులు హామీ ఇచ్చారు. ఇక ప్రస్తుతం ఈ వార్త నెట్టింట వైరల్ అవ్వడంతో ఉపాధ్యాయులు చేసిన పనికి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఇలాంటి టీచర్లు సమాజానికి అవసరం అని ప్రశంసలు కురిపిస్తున్నారు.

# హైదరాబాద్‌లో హృదయ విదారకర ఘటన..

## అంత్యక్రియలకు డబ్బుల్లేక మూడు రోజులు మృతదేహంతోనే

మొదటి పేజీ తరువాయి

మహబూబ్ నగర్ కు చెందిన స్వామిదాస్(76) తన కుటుంబంతో కలిసి ఎన్ఎల్‌బీనగర్ లో ఉంటున్నాడు. కాగా స్వామిదాస్ కొద్దిరోజులుగా అనారోగ్యానికి గురవ్వడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది.

ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తూ కుటుంబాన్నిపోషించే స్వామి దాస్ చిన్నకుమార్తె తండ్రి అనారోగ్యం కారణంగా ఉద్యోగం మానేయడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. ఇక మూడు రోజుల క్రితం స్వామిదాస్ మరణించగా అంత్యక్రియలకు డబ్బులు లేక కుటుంబ సభ్యులు మూడు రోజుల పాటు ఇంట్లోనే పెట్టుకున్నారు. మూడు రోజులుగా ఎవరూ బయటకు రాకపోవడంతో ఇంటి యజమాని పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు వచ్చి ఓ స్వచ్ఛంద సంస్థ సహాయంతో అంత్యక్రియలు నిర్వహించారు.

# గోవా రెస్టారెంట్ అగ్ని ప్రమాదంలో పెరిగిన మృతుల సంఖ్య

మొదటి పేజీ తరువాయి

డాన్స్ బోర్డులో మంటలు చెలరేగడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రమాదం సమయంలో గ్రౌండ్ ఫ్లోర్ లో పని చేస్తున్న తన ఫ్రెండ్స్ మొత్తం చనిపోయారని అతను చెప్పుకొచ్చాడు.

కాగా ప్రమాదంపై స్పందించిన సీఎం ప్రమోద్ సావంత్.. సంఘటన స్థలాన్ని సందర్శించి, మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం ప్రకటించారు. అలాగే ఈ ప్రమాదంలో దాదాపు 50 మంది వరకు గాయపడ్డారు. వారిలో ఐదుగురికి తీవ్ర గాయాలు కావడంతో గోవా మెడికల్ కాలేజీకి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారికి అసవరమైన మెరుగైన చికిత్స అందించాలని సీఎం అధికారులకు ఆదేశించారు. అలాగే ఈ ప్రమాదం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి పూర్తి వివరాలు అందించాలని సీఎం పోలీసులకు సూచించారు. దీంతో అగ్ని ప్రమాదంపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. రెస్టారెంట్ ఓనర్, మెనేజర్ లను పలు సెక్షన్ల కింద నిందితులుగా చేర్చి, పూర్తి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# జిల్లెల్లగడ్డ చెక్‌పోస్ట్ వద్ద పెను ప్రమాదం.. పోలీస్ జీప్‌ను ఢీకొట్టి లారీ బోల్తా..

సిద్దిపేట జిల్లా జిల్లెల్లగడ్డ పోలీస్ చెక్‌పోస్ట్ వద్ద అర్ధరాత్రి సమయంలో తృటిలో పెను ప్రమాదం తప్పింది. హనుమకొండ నుంచి హుస్నాబాద్ వైపు చేపల లోడుతో వస్తున్న లారీ, చెక్‌పోస్ట్ వద్ద నిలిపివున్న పోలీస్ జీప్‌ను ఢీకొట్టింది. ఢీకొన్న వేగానికి లారీ అదుపు తప్పి బోల్తా పడటంతో పాటు పోలీస్ జీప్ సుమారు 200 మీటర్ల వరకు పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. అదృష్టవశాత్తూ ప్రమాదం జరిగిన సమయంలో జీప్‌లో పోలీసు సిబ్బంది ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. లారీ డ్రైవర్, క్లీనర్‌కు స్వల్ప గాయాలు కాగా, వారిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే హుస్నాబాద్ ఏసీపీ సదానందం, సీఐ శ్రీనివాస్ లు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. క్రేన్ సాయంతో దెబ్బతిన్న వాహనాలను పక్కకు జరిపించి రహదారిపై నిలిచిపోయిన ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రమాదానికి దారి తీసిన కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## మేడారంలో కిక్కిరిసిన భక్తజనం.. బారులు తీరిన వాహనాలు

మేడారం మహా జాతరకు మరో నెల 15 రోజుల సమయం ఉండగానే ముందస్తు మొక్కులు తాకిడి పెరిగింది. ఆదివారం సెలవు దినం కావడంతో మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు మేడారం చేరుకొని అమ్మవార్లను దర్శించుకున్నారు. మేడారం చేరుకున్న భక్తులు ముందుగా జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారు గద్దెల ప్రాంతానికి చేరుకొని తల్లులకు సారా చీరే పసుపు కుంకుమలు సమర్పించి ఈ యాటపోతులను బలిచి ముక్కులు చెల్లించుకుంటున్నారు. వందలాది ప్రైవేటు వాహనాలు మేడారంలో బారులు తీరాయి. ఒకవైపు గద్దెల ప్రాంతంలో పునరుద్ధరణ పనులు కొనసాగుతుండగానే మరోవైపు భక్తులు గద్దెల ప్రాంతానికి చేరుకొని మొక్కులు చెల్లించుకోవడం సందడిగా మారింది. గద్దెల ప్రాంతంలో పునరుద్ధరణ పనులతో పాటు సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజ్ ల నిర్మాణం పనులు చురుగ్గా కొనసాగుతుండగా మరుగుదొడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఆదివారం దాదాపు 50 వేల మంది పైగా భక్తులు మేడారం చేరుకొని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నట్లు అధికారులు తెలిపారు.

# ఈటల రాజేందర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు



తెలంగాణకు కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కాబోతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి జోస్యం చెప్పారు. ఇది మూడేళ్లలో మనం చూస్తామని అన్నారు. ఆదివారం కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ది మోసపూరిత చరిత్ర అని ఆరోపించారు. కేసీఆర్‌నే వెన్నుపోటు పొడవాలని చూశాడని మండిపడ్డారు. చివరకు హుజూరాబాద్ ప్రజలను మోసం చేసి.. గజ్వేల్‌కు వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ కూడా జనం ఛీ కొడితే.. అక్కడి నుంచి మల్కాజిగిరి వెళ్లారని విమర్శించారు. ఇప్పుడు ఎక్కడా దిక్కులేక మళ్లీ కమలాపూర్ వస్తానంటున్నారు.. ఈటల రాజేందర్ లాంటి అవకాశవాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హుజూరాబాద్ ప్రజలను కోరారు. ఇలాంటి నేతలను అస్సలు నమ్మొద్దని హితవు పలికారు.

కాగా, ఈటల రాజేందర్ కూడా కౌశిక్ రెడ్డిపై రెచ్చిపోయారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో చచ్చిపోతాం అని కొంగుపట్టి ఓటు అడిగితే.. నిజంగానే చచ్చిపోతాడేమో అని మన ఆడబిడ్డలు కరిగిపోయి ఓట్లు వేస్తే ఈ రెండేళ్లలో ఏం చేశారని పరోక్షంగా కౌశిక్ రెడ్డిపై విమర్శలు చేశారు. గత ఎన్నికల్లో వారు చేసింది కేవలం డ్రామా అని తేలిపోయిందన్నారు. తాజాగా ఈటల వ్యాఖ్యలకు కౌశిక్ రెడ్డి పైవిధంగా కౌంటర్ ఇచ్చారు.

# ప్రపంచం చూపంతా 'ఫ్యూచర్' వైపే

మొదటి పేజీ తరువాయి

**తెలంగాణ సాంస్కృతిక వైభవం కనిపించేలా..**

గ్లోబల్ సమ్మిట్‌కు రానున్న ప్రముఖులను ఆకట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల చర్యలు తీసుకుంటుంది. ప్రతి అంశంలోనూ తెలంగాణ సాంస్కృతిక వైభవం కనిపించేలా ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చార్మినార్, కాచిగూడ రైల్వే స్టేషన్ భవనంపై ప్రత్యేక లైటింగ్ ప్రొజెక్షన్ ఏర్పాటు చేసి జాతీయ, అంతర్జాతీయ అతిథులకు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చూపించనున్నారు. సెక్రెటేరియట్ వద్ద అద్భుతమైన త్రీడీ ప్రొజెక్షన్ మ్యాపింగ్‌తో రాష్ట్ర అభివృద్ధి తీరు, భవిష్యత్ లక్ష్యాలను ఆకర్షణీయంగా చూపించేందుకు ప్రణాళిక రూపొందించారు.

రైజింగ్ తెలంగాణ - 2047 లక్ష్యాలు అందరికీ అర్థమయ్యే రీతిలో ఈ డిస్‌ప్లేలు ఉండనున్నాయి. దుర్గం చెరువులో గ్లోబ్ ఆకారంలో తేలియాడే ప్రొజెక్షన్ ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లోగోను ఇన్‌లిట్ టెక్నిక్‌తో అద్భుతంగా ప్రదర్శించనున్నారు. హుస్సేన్‌సాగర్‌లో వాటర్ ప్రొజెక్షన్ ద్వారా ప్రభుత్వం చేపట్టిన భారత్ ఫ్యూచర్ సిటీ, మహిళా సాధికారత, యువత, రైతు కార్యక్రమాలు, 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం లాంటి ముఖ్య అంశాలను చూపించనున్నారు.

భారీ డిజిటల్ ఎల్ఈడి స్క్రీన్లు..

శంషాబాద్ విమానాశ్రయం నుంచి సమ్మిట్ వేదిక వరకు వెళ్లే అప్రోచ్ రోడ్డుపై భారీ డిజిటల్ ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నారు. వీటిపై భారత్ ఫ్యూచర్ సిటీకి ఎలా చేరుకోవాలి, ఎంత దూరం ఉంటుంది వంటి వివరాలు పొందు పరచనున్నారు. గ్లోబల్ సమ్మిట్ లోగోతో తయారు చేయించిన 1500 రంగురంగుల జెండాలను నగర వ్యాప్తంగా ఏర్పాటు చేయనున్నారు. సమ్మిట్ వేదిక వద్ద లోపలికి వెళ్లే మార్గాన్ని మొత్తం ఆధునిక త్రీడీ ఎనీ మార్ఫిక్ డిజైన్లతో రూపొందిస్తున్నారు. 50 మీటర్ల పొడవుతో డిజిటల్ టన్నెల్‌ను ఇంటరాక్టివ్ డిస్ ప్లే రూపంలో ఏర్పాటు చేసి మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు పురోగతిని విజువల్స్ ద్వారా చూపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని పది వేర్వేరు ప్రదేశాల్లో ప్రత్యేక సమాచార స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన వివరాలు, ఫ్యూచర్ సిటీ ప్రణాళిక, డిజిటల్ స్క్రీన్లపై విజువల్స్, సమ్మిట్ బ్రోచర్లు అందుబాటులో ఉంచనున్నారు. అక్కడున్న వలంటీర్లు ప్రజలకు సమ్మిట్ డైలీ షెడ్యూల్‌ను వివరించి అవగాహన కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

**మొదటి రోజు (ఈనెల 8న) షెడ్యూల్**

- మధ్యాహ్నం 12 గంటల నుంచి రిజిస్ట్రేషన్స్ ప్రారంభం.
- మధ్యాహ్నం 1:30కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ చేతుల మీదుగా ప్రారంభం.
- మధ్యాహ్నం 2.30 నిమిషాలకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రసంగం.
- ఆర్థిక రంగ నిపుణులు అభిజిత్ బెనర్జీ, ట్రంప్ డైరెక్టర్ ఆఫ్ ట్రంప్-మీడియా అండ్ టెక్నాలజీస్ గ్రూప్ నుంచి ఎరిక్ స్వేడర్ ప్రసంగాలు
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే.శివకుమార్, నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, కిరణ్ మజుందార్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగాలు.
- సాయంత్రం 3 నుంచి 4 గంటల వరకు నాలుగు హాల్స్‌లో వేర్వేరుగా నాలుగు అంశాలపై చర్చలు. ఇందులో ప్రధానంగా పవరింగ్ తెలంగాణ ఫ్యూచర్, గ్రీన్ మొబిలిటీ, టెక్?తెలంగాణ, తెలంగాణ గ్లోబల్ ఎడ్యుకేషన్‌హబ్ అంశాలపై నిపుణులు, మంత్రులు, సీనియర్ అధికారులు చర్చిస్తారు.
- సాయంత్రం 4.15 నుంచి 5.15 వరకు తెలంగాణ ఫ్లయింగ్ హై టాలెంట్ మొబిలిటీ, హెల్త్ కేర్ ఫర్ ఆల్, కొరియా, ఆస్ట్రేలియా విదేశీ ప్రతినిధులతో చర్చలు
- సాయంత్రం 5.30 గంటల నుంచి 6.30 గంటల వరకు తెలంగాణ పార్ట్‌నరింగ్ విత్?ఏషియన్ టైగర్స్, గిగ్ ఎకానమీ, రైతుల ఆదాయం పెంపుదల, కెనడా, మహిళా పారిశ్రామిక వేత్తలు వంటి అంశాలపై చర్చలు.

**రెండో రోజు (ఈ నెల 9న) షెడ్యూల్..**

- ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సెషన్స్.నాలుగు హాల్స్‌లో గంటన్నరకు ఒక అంశం చొప్పున డిస్కషన్.
- ఉదయం 10 గంటల నుంచి 11.30 వరకు జీనోమ్ వ్యాలీ, తెలంగాణ ఒలంపిక్ గోల్డ్ క్వెస్ట్, హెరిటేజ్‌కల్చర్, ఫ్యూచర్ రెడీ టూరిజం, 3 ట్రిలియన్ ఎకానమీ దిశగా అడుగులు.
- ఉదయం 11.45 గంటల నుంచి 1.15 వరకు ఇన్వెస్టింగ్ ఇంక్లూజన్, మూసీ రిజునవేషన్, బ్లూ, గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కనెక్టెడ్ తెలంగాణ.
- మధ్యాహ్నం 2.15 గంటల నుంచి 3.45 వరకు భారత్ ఫ్యూచర్ సిటీ, బిల్డింగ్?తెలంగాణ ఎంటర్‌ప్రెన్యూర్ షిప్, గ్లోబల్ కేపబులిటీ సెంటర్స్, ఇన్నోవేషన్ పీపీసీలు
- సాయంత్రం 4 గంటల నుంచి 5.30 వరకు క్రియేటివ్ కంట్రీ, ప్రతి ఒక్కరికీ అవకాశాల కోసం విస్తరణ, క్యాపిటల్?గ్రోత్, స్టార్టప్ ఎకో సిస్టమ్.
- సాయంత్రం 6 గంటలకు తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ఆవిష్కరణ, తెలంగాణ రైజింగ్ 2047.
- రాత్రి 7 గంటలకు డ్రోన్‌షో

# ఆ పరీక్షను వెంటనే వాయిదా వేయాలి.. ప్రభుత్వానికి కల్వకుంట్ల కవిత సూచన

ఈ నెల 14వ తేదీన రాష్ట్రంలో రెండో విడత పంచాయితీ ఎన్నికలు జరగనున్నాయి. కాగా అదే రోజున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏపీపీ రాత పరీక్ష ఉంది. అయితే ఆ పరీక్షను వాయిదా వేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రభుత్వానికి సూచించారు. వేలాది మంది గ్రామీణ ప్రాంత అడ్వకేట్లు అయితే ఓటుకు లేదంటే ఏపీపీ రాత పరీక్షలకు దూరం కావాలా? అని ప్రశ్నించారు. ఈనెల 14వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు.

అదే రోజున ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాత పరీక్షలను తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు నిర్వహిస్తోందని తెలిపారు. జిల్లా కేంద్రాలు, హైదరాబాద్ లో పరీక్ష నిర్వహిస్తుండటంతో వేలాది మంది గ్రామీణ ప్రాంతాల న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కోల్పోతున్నారని తెలిపారు. కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకొని ఈనెల 14న తలపెట్టిన ఏపీపీ రాత పరీక్షలను వాయిదా వేసేలా టీజీఎస్పీఆర్బీ కి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

## ఇండిగో సమస్య పరిష్కారానికి క్రైసిస్ మేనేజ్మెంట్ గ్రూప్!!

మొదటి పేజీ తరువాయి

అయినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతోనే తాజాగా విమాన సర్వీసులు రద్దుతో అల్లకల్లోలం సృష్టించిందనే భిన్నాభిప్రాయాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. దేశంలోని ప్రధాన విమానాశ్రయాలన్నీ కూడా కూడా విమానాల రద్దు కారణంగా ప్రయాణికులతో కిటికీటలాడుతూ కనిపిస్తున్నాయి. విమాన సర్వీసులు విషయంలో ప్రయాణికులకు సమాచారం చేరవేయడంలో ఇండిగో నిర్లక్ష్య ధోరణి ఈనాటిది కాదని నిపుణులు అంటున్నారు.

అవి నిజం కాకపోవచ్చు

పైలట్ల డ్యూటీ వేళల్లో మార్పులు వలన, సాఫ్ట్వేర్ లో చిన్న లోపం వల్ల ఇదంతా జరిగిందని సంస్థ చెబుతున్నప్పటికీ అవి ఏవి నిజం కాదని మార్కెట్ రంగ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇండిగో గత త్రైమాసికంలో 2562 కోట్ల రూపాయలు నష్టాలను చవి చూసిందంటున్నారు. దీంతో ఆ నష్టాలను పూడ్చుకునే ప్రయత్నంలో పొదుపు చర్యలకు ఉపక్రమించి ఇంత అనర్థానికి దారి తీసింది అనే వాదనను తెరపైకి తెస్తున్నారు. వేల మంది ప్రయాణికులను విమానాశ్రయాల్లో రోజుల తరబడి కూలవేసే పరిస్థితి వచ్చినప్పటికీ ఇండిగో నుంచి కనీస స్పందన కూడా లేకపోవడం విచారకరం. ప్రభుత్వం జోక్యం చేసుకునే వరకు డబ్బులు తిరిగి ఇప్పించే పరిస్థితి లేకపోవడం అత్యంత బాధాకరం. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయాలతో, భవిష్యత్తులో ఇటువంటి సంక్షోభాలు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజల నుంచి డిమాండ్లు వినిపిస్తున్నాయి.

# హనుమంతుడికి అసదుద్దీన్ ఒవైసీ హారతి

ఇది ఏఐ యుగం. ఏఐ ద్వారా జనరేట్ చేసిన అనేక వీడియోలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి. ఏది అడిగినా చెప్పేస్తుంది. క్షణాల్లో అద్భుతాలు చేస్తుంది. మాయా ప్రపంచాన్నే సృష్టిస్తుంది. అదీ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) సత్తా. ఇదంతా ఓ ఎత్తైతే.. రెండో కోణమూ ఉంది. ఏఐ జనరేటెడ్ ఫొటో, వీడియో.. వాస్తవమా? అవాస్తవమా అంటే టెక్ నిపుణులే తటపటాయించే పరిస్థితి. డీప్‌ఫేక్‌ను మించి కల్లోలం రేపుతున్న ఈ సమస్యకు పరిష్కారం అసాధ్యంగా మారింది.

అయితే.. తాజాగా ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి చెందిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోలో ఒవైసీ హనుమాన్ మందిరంలో పూజలు చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఒవైసీ వెనకాల ఓ సెక్యూరిటీ సిబ్బంది, ముందర పంతులు కనిపిస్తున్నారు. ఈ వీడియోలో ఒవైసీ హనుమంతుడికి హారతి ఇస్తున్నారు. ఈ వీడియో ప్రస్తుతం వేగంగా వైరల్ అవుతోంది. చాలా మంది దీన్ని చూసి నిజమేనని నమ్ముతున్నారు. కానీ. ఇది ఏఐ వీడియోగా పోలీసులు గుర్తించారు. మతవిద్వేశాలు రెచ్చగొట్టేలా ఉందంటూ.. హైదరాబాద్ నగర పోలీసుల కేసు నమోదు చేశారు. వీడియోను ఎవరు క్రియేట్ చేశారు? ఏ అకౌంట్‌లో తొలుత పోస్ట్ చేశారు అనే అంశాలపై దర్యాప్తు ప్రారంభించారు. సమాజంలో మతపరమైన అశాంతిని సృష్టించే లక్ష్యంతో ఈ కల్పిత వీడియోను వ్యాప్తి చేస్తున్నారని పోలీసుల చెబుతున్నారు.

## అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు మాజీమంత్రి హరీష్‌రావు లేఖ

అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు మాజీమంత్రి హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు. శాసనసభ నిబంధనలను పట్టించుకోకుండా అసెంబ్లీ ప్రతిష్టను దిగజారుస్తున్నారని పేర్కొన్నారు. “రెండేళ్లు గడిచినా హౌస్ కమిటీల ఊసే లేదు. డిప్యూటీ స్పీకర్ నియామకాన్ని గాలికి వదిలేశారు. ఫిరాయింపులపై సుప్రీంకోర్టు తీర్పును బేఖాతరు చేస్తున్నారు. రాతపూర్వక ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం లేదు. ఏడాదికి కనీసం 30 రోజుల పాటు అసెంబ్లీని నిర్వహించాలి. ప్రశ్నోత్తరాలు, జీరో అవర్ నిర్వహణను సరిదిద్దాలి. అన్-స్టార్డ్ ప్రశ్నలకు గడువులోగా సమాధానాలు ఇవ్వాలి. అన్ని హౌస్ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలి. డిప్యూటీ స్పీకర్ ఎన్నిక ప్రక్రియను ప్రారంభించాలి. ప్రివిలేజ్ కమిటీని పునరుద్ధరించి పెండింగ్ అంశాలను పరిష్కరించాలి. సభలో నిబంధనలు, హుందాతనాన్ని పాటించాలి. పెండింగ్‌లో ఉన్న అనర్హత పిటిషన్లపై రాజ్యాంగం, చట్టం తోపాటు న్యాయస్థానాల తీర్పులకు అనుగుణంగా వెంటనే నిర్ణయం తీసుకోవాలి.” అని హరీష్‌రావు లేఖలో పేర్కొన్నారు.

## పాకిస్తాన్ పొగడ్తలు, ఖతార్ డబ్బుకు ట్రంప్ పడిపోయాడా.? భారత్-యూఎస్ మధ్య ఉద్రిక్తతలకు ఇదే కారణమా?

మొదటి పేజీ తరువాయి

“భారతీయుల ప్రయోజనాలకు ప్రాధాన్యత వహించడానికే భారతీయులు ప్రధాన మంత్రిగా మోడీని ఎన్నుకున్నారని అమెరికన్లకు అర్థం కాలేదు. భారతదేశం అత్యధిక జనభా కలిగిన దేశం. ఇది త్వరలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద దేశంగా మారబోతోంది. ఇందుకు భారత్‌కు శక్తి అవసరం. రష్యా భారత్‌కు చమురును సరఫరా చేస్తోంది. అమెరికా నిజంగా భారత్‌కు సాయం చేయాలని అనుకుంటే చౌకగా ఇంధనం ఇవ్వాలి. లేకపోతే మౌనంగా ఉండటం శ్రేయస్కరం” అని చెప్పారు.

పుతిన్ పర్యటన తర్వాత పెంటగాన్ అధికారి నుంచి ఈ వ్యాఖ్యలు రావడం గమనార్హం. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తుందనే కారణంతో ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై 50 శాతం సుంకాలు విధించింది. దీంతో రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇదిలా ఉంటే, మరోవైపు పుతిన్ మాత్రం తమ టెక్నాలజీని ట్రాన్స్‌ఫర్ చేయడంతో పాటు, భారత్‌కు నిరంతరాయంగా చమురును ఎగుమతి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధాని మోడీ కూడా రష్యాను భారత్‌కు విశ్వసనీయం భాగస్వామిగా అభివర్ణించారు.

# ఎక్కడ ఉగ్రవాద కార్యకలాపాలు జరిగిన మూలాలు హైదరాబాద్‌లోనే..

రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్న తెలంగాణకు సమాధానం చెప్పు.. కుట్రలు, పన్నగాలకు తెలంగాణ సమాజం సిద్ధంగా లేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. రెండేళ్లుగా అమలు కానీ హామీల కోసం ప్రజా వంచన కాంగ్రెస్ పాలనకు నిరసనగా ధర్నాచౌక్‌లో బీజేపీ నిరసన చేపట్టింది. ఈ సందర్భంగా ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. రెండేళ్లలో ఒక్క గ్యారంటీ కూడా అమలు చేయలేదు.. అమలు చేయక పోవడమే, వంచించడమే మీ గ్యారంటీ హా? అని ప్రశ్నించారు. ప్రజల్ని తప్పు దోవ పట్టించేందుకు తెలంగాణ రైసింగ్ , గ్లోబల్ సమ్మిట్ పెడుతున్నారని.. దృష్టి మరల్చడం రేవంత్ కు వెన్నతో పెట్టిన విద్య అని ఆరోపించారు. దేనిలో రైజింగ్ తెలంగాణ రేవంత్ రెడ్డీ.. గన్ కల్చర్ లో, అవినీతిలో, డ్రగ్ కల్చర్ లో తెలంగాణ రైజింగ్ హా అని నిలదీశారు.


“మంత్రుల సిబ్బంది గన్ కల్చర్ ద్వారా ఆశిస్తున్నారు.. లాండ్ మాఫీయా రైజింగ్%ో% పడగలెత్తుతుంది.. తెలంగాణ రైజింగ్ కాదు సింకింగ్ తెలంగాణ.. వాటాల పంపకంలో మంత్రుల మధ్య విభేదాలు.. శాంతి భద్రతల సమస్య.. ఎక్కడ ఉగ్రవాద కార్యకలాపాలు జరిగిన మూలాలు హైదరాబాద్‌లోనే ఉంటున్నాయి. రియల్ ఎస్టేట్ కుప్ప కూలి పోయింది.. తెలంగాణ అట్టుడికి పోతుంది.. మీ మోసాలు పరాకాష్ట కు చేరాయి.. తెలంగాణ సంపద దోచుకుంటూ డిల్లీకి కప్పం కడుతుంది.. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టారు.. అప్పుల విషయంలో గత ప్రభుత్వం తో పోటీ.. జీతాలు ఇవ్వని పరిస్థితి.. రిటైర్ అయిన ఉద్యోగులకు డబ్బులు ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది.” అని ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యానించారు.

## దారుణం.. తల్లిని రోడ్డుపై వదిలేసిన ఇద్దరు కొడుకులు

మొదటి పేజీ తరువాయి

మళ్ళీ వృద్ధురాలు చిన్న కొడుకు శ్రీనివాస్ వద్దకు వెళ్ళగా తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. సమస్య పరిష్కరించేందుకు నువ్వు వెళ్ళు నేను ఆర్డీఓ ఆఫీస్ కు నేను వస్తాను అంటూ తల్లిని ఆటోలో ఎక్కించాడు చిన్నకొడుకు శ్రీనివారసులు. ఉదయం ఆర్డీఓ ఆఫీస్ కి వెళ్ళిన తల్లి వద్దకు ఇద్దరు కొడుకులు రాకపోవడంతో తిండి, నీళ్లు లేక సాయంత్రం వరకు ఆర్డీఓ ఆఫీస్ ఎదుట చలిలో వణుకుతూ ఉండిపోయింది ఆ తల్లి.. గమనించిన ఆర్డీవో ఆమె వద్దకు వెళ్లి పరిస్థితిపై ఆరా తీశారు.. ఆర్డీవో మధుసూదన్ పెద్దకొడుకు కృష్ణకి ఫోన్ చేసి తల్లిని తీసుకెళ్లాలని సోమవారం ఇద్దరు హాజరుకావాలని ఆదేశించారు..

# నేషనల్ సంస్కృత యూనివర్సిటీలో కీచక పర్వం.. విద్యార్థిని ప్రెగ్నెంట్ చేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్



తిరుపతి నేషనల్ సంస్కృత యూనివర్సిటీ దారుణం చోటు చేసుకుంది. చదువు చెప్పే ప్రొఫెసర్ కామాంధుడిగా మారి.. ఓ విద్యార్థిని జీవితాన్ని నాశనం చేశాడు.. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణ్ కుమార్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని ప్రెగ్నెంట్ చేశాడు. గత కొన్ని నెలలుగా విద్యార్థినితో శారీరక సంబంధం పెట్టుకున్నాడు. విద్యార్థినితో లక్ష్మణ్ కుమార్ ఏకాంతంగా ఉన్న దృశ్యాలు మరొక అసిస్టెంట్ ప్రొఫెసర్ శేఖర్ రెడ్డి రికార్డు చేశాడు.. సెల్ ఫోన్ లో రికార్డు చేసి విద్యార్థిని లోబరుచుకునే ప్రయత్నం చేశాడు. దీంతో విద్యార్థిని జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ కు ఫిర్యాదు చేసింది. అంతర్గత విచారణ జరిపి ప్రొఫెసర్ లక్ష్మణ్ కుమార్ సస్పెండ్ చేస్తూ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం.. తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇన్‌ఛార్జీ వీసీ రజనీకాంత్ శుక్లా ఫిర్యాదు చేశారు.. ఇద్దరు ప్రొఫెసర్లపై కేసు నమోదు చేశారు.. సెల్ ఫోన్ సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం బాధితురాలు సంస్కృత యూనివర్సిటీ నుంచి ఒరిస్సాకు వెళ్ళిపోంది.

# విత్తన బిల్లు - 2025పై దేశవ్యాప్తంగా చర్చలు

## •రైతుల ప్రయోజనాల కోసం కీలక సవరణలు అవసరం

**తెలుగు గళం ,07 డిసెంబర్ :** కేంద్ర ప్రభుత్వం 2025 నవంబర్ 11న "విత్తన బిల్లు - 2005" ముసాయిదాను తెచ్చింది. దీనిపై డిసెంబర్ 11 వరకు సూచనలు, సలహాలు, అభ్యంతరాలు తెలపాల్సిందిగా కోరుతూ ప్రజా సమూహంలోకి ఈ ముసాయిదా బిల్లును విడుదల చేసింది. రైతు సంఘాలు, శాస్త్రవేత్తలు అనేక మంది సమావేశం జరిపి బిల్లు ముసాయిదాను చర్చించారు. రైతుల ప్రయోజనాలను కాపాడటానికి క్రింది చర్యలు తీసుకోవాలి.

**చట్టం అమలుకు ఎవరు బాధ్యత వహించాలి?**

భారత రాజ్యాంగం రీత్యా విత్తన చట్టం రాష్ట్రాల పరిధిలోనిది. అందువల్ల, రాష్ట్ర ప్రభుత్వాలు విత్తన చట్టాన్ని రూపొందించి అమలు చేయాల్సిన బాధ్యత కలిగిఉన్నాయి. అలాగే, విత్తన ధరలను నిర్ణయించే బాధ్యత కూడా రాష్ట్రాలకే ఉండాలి. రాష్ట్రాలలోని యూనివర్సిటీలు, ఇతర పరిశోధన సంస్థలు కొత్త విత్తనాలను రూపొందించి, అనువైనవాటిని రాష్ట్ర విత్తన కమిటీ అంగీకారంతో రాష్ట్ర రైతుల సాగుకు నేరుగా విడుదల చేయాలి. ఇలా విడుదల చేసే విత్తన రకాలకు ఒక బ్రాండ్ పేరుతో, మొలకశాతం (జర్మినేషన్ రేట్), గరిష్ట అమ్మకంధర (ఎం.ఆర్.పి), గరిష్ట వాడకం గడువు (ఎక్స్‌పైరీ డేట్) ప్రతి ప్యాకెట్ మీద తెలపాలి. ఇటువంటి విత్తనాలు రైతులకు నష్టం కలిగించినప్పుడు, విత్తన కంపెనీ అట్టి రైతులకు పరిహారం చెల్లించాలి. రాజ్యాంగం రీత్యా, పై అంశాలన్నీ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలి. రాష్ట్ర విత్తన కమిటీతో పాటు అవసరమైన సబ్ కమిటీలను సంబంధిత నిపుణులతో ఏర్పాటు చేయాలి. ఈ అంశాలతో కూడిన సమగ్ర విత్తన చట్టం ఉండే విధంగా విత్తన బిల్లు ముసాయిదాను సవరించాలి.

విత్తన చట్టాల చరిత్ర :

దేశంలో 1964 నుండి 1984 వరకు హరిత విప్లవం పేరుతో వ్యవసాయ ఉత్పాదకతను, ఉత్పత్తిని పెంచడానికి నాటి ప్రభుత్వం "విత్తన చట్టం - 1966", విత్తన కంట్రోల్ ఆదేశాల చట్టం, 1983లో తెచ్చింది. ఈ రెండు చట్టాల ఆధారంగా ఇంతకాలం విత్తనోత్పత్తి, దిగుమతి, సరఫరా జరుగుతున్నది.

1990లో దేశీయ విత్తనోత్పత్తి పెరిగి మన అవసరాలకే కాక ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. విత్తనాలు ఉత్పత్తి చేసే రాష్ట్రాలకు విత్తన చట్టం తేవాల్సిన అవసరం ఏర్పడిరది. విత్తనోత్పత్తి చేసే రైతులకు కంపెనీల నుండి రక్షణ కల్పించడానికి, వాణిజ్యపరంగా వ్యవసాయోత్పత్తులు చేసే రైతులకు రక్షణ కల్పించడానికి చట్టాలు చేయవల్సిన పరిస్థితి ముందుకు వచ్చింది. ఇప్పటికే టాటా, బిర్లా, ఐటిసి, రిలయన్స్ లాంటి కంపెనీలు విత్తనరంగంలోకి వచ్చి గుత్తాధిపత్యం సంపాదించాయి. 2000ల సంవత్సరంలో అమెరికన్ కంపెనీ మోన్‌శాంటో, జర్మనీ కంపెనీ డూ-పాంట్, కార్గిల్, సింజంటా లాంటి గుత్త కంపెనీలు విత్తనోత్పత్తిలోకి ప్రవేశించాయి. ఆ పరిస్థితులలో, రైతుల ఒత్తిడి మేరకు కేంద్ర ప్రభుత్వం విత్తన చట్టం తేవడానికి ప్రయత్నించింది. 2004లో చేసిన విత్తన బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. దానిని ఆమోదించకుండానే ఆ బిల్లుకు 2010లో సవరణలను ప్రతిపాదించింది. అయినా, దానికి పార్లమెంట్ ఆమోదం లభించలేదు. తిరిగి 2019లో మరో ముసాయిదా బిల్లును కేంద్రం తెచ్చింది. కార్పొరేట్ల ఒత్తిడితో దానిని కూడా పెండిరగ్‌లో పెట్టింది. చివరకు, తెలంగాణ టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం 2017లో ఒక సమగ్ర బిల్లును రూపొందించింది. శాసన సభలో ప్రవేశ పెట్టిన రోజే కేంద్రం నుండి వచ్చిన లేఖతో శాసన సభ నుండి ఆ బిల్లును ఉపసంహరించుకుంది. ఈ విధంగా విత్తన చట్టం కోసం అనేక ప్రయత్నాలను చేస్తున్నప్పటికీ గత 2 దశాబ్దాలుగా కార్పొరేట్ల ఒత్తిడితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విత్తన చట్టం చేయకుండా పెండిరగ్‌లో పెట్టాయి. ఫలితంగా, విత్తనోత్పత్తి రైతులు, వాణిజ్య పరంగా పంటల్ని పండిస్తున్న రైతులు అనేక నష్టాలకు లోనయ్యారు. నాణ్యతలేని విత్తనాలు, అత్యధిక ధరల నిర్ణయం వలన రైతులు యేటా లక్షల ఎకరాల్లో నష్టపోయారు. అదే సందర్భంలో, మన దేశం నుండి ఎగుమతి చేయడానికి ఎఫ్-1 హైబ్రిడ్ విత్తనాలు, సర్టిఫైడ్ విత్తనాలు, నాణ్యమైనవి ఇతర దేశాలకు ఎగుమతులు జరుగుతున్నవి. దేశీయ అవసరాలకు నాణ్యత లేని విత్తనాలను సరఫరా చేస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ, కేంద్ర వ్యవసాయ శాఖలు కార్పొరేట్ సంస్థల కనుసన్నలలో పనిచేస్తున్నాయి. ఫలితంగా, రైతులు ఉత్పాధకతను నష్టపోతున్నారు. డిల్లీలో 2020లో 11 మాసాలు రైతాంగం చేసిన పోరాటాల ఫలితంగా, విత్తన చట్టం తేవడానికి కేంద్రం అంగీకరించింది. కానీ, రైతు సంఘాల సూచనలు తీసుకోకుండానే ఏకపక్షంగా ఇప్పుడు "విత్తన బిల్లు - 2025" ముసాయిదాను ప్రకటించి, సలహాలను, అభ్యంతరాలను కోరింది.

**ముసాయిదా విత్తన బిల్లులో ఏముంది?**

ఈ చట్టం ప్రధానంగా జి-7 దేశాల అవసరాలకు అనుగుణంగా ప్రవేశపెట్టినట్లు కనిపిస్తుంది. స్థానిక ఉత్పత్తుల కన్న దిగుమతులపై ఆంక్షల తొలగింపు, నియంత్రణల రద్దు ముసాయిదాలో ప్రదాన అంశంగా ఉన్నట్లు కనిపిస్తుంది. జన్యుమార్పిడి పంటలను ప్రోత్సహించడానికి ఈ చట్టంలో అవకాశం కల్పించబడిరది. గతంలో వంకాయ, కూరగాయలలో జన్యుమార్పిడి సాంకేతికాన్ని ప్రవేశపెట్టడాన్ని భారత రైతులు తీవ్రంగా వ్యతిరేకించి, ఉద్యమించి విరమింప చేశారు. ఈ ముసాయిదా బిల్లులో క్లాజ్-2 (జెడ్ జే)లో వెరైటి (రకం) నిర్వచనం ద్వారా జన్యుమార్పిడి విత్తనాలకు అవకాశం కల్పించబడిరది. జన్యుమార్పిడి ఆహార పదార్థాలు ప్రజల ఆరోగ్యానికి సురక్షితమైనవని ఇంకా నిర్ద్వందంగా నిరూపితం కాలేదు. అందువల్ల, జన్యుమార్పిడి రకాలను ఈ విత్తన బిల్లుద్వారా అంగీకరించలేము.

ఫార్మర్స్ వెరైటీకి చట్టంలో అవకాశాలు కల్పించినప్పటికి, ఈ అవకాశాన్ని గతంలో రైతుల పేరుతో కార్పొరేట్ సంస్థలు వినియోగించుకొని అక్రమ లాభాలు సంపాధించాయి. ఈ దురుపయోగాన్ని నివారించడానికి తగు జాగ్రత్తలను బిల్లులో పొందుపరచాలి. కర్నూలు, మహబూబ్‌నగర్, కరీంనగర్, వరంగల్ జిల్లాలోని విత్తనోత్పత్తి రైతులను కార్పొరేట్ సంస్థలు నష్టపరిచాయి. రైతులకు నాణ్యతలేని మూల విత్తనాలను ఇవ్వడం, విత్తనాల సేకరణలో ఆంక్షలు పెట్టడంతో విత్తనోత్పత్తి రైతులు దివాళా తీసి ఆత్మహత్యలకు పాల్పడ్డారు.

కేంద్ర విత్తన కమిటీలో, క్లాజ్-3 ప్రకారం, చైర్మన్‌కాక మరో 27మంది సభ్యులతో ఏర్పాటౌతుంది. దీనిలో నైపుణ్యం గలిగిన వారే కాక, రాష్ట్రాలకు ప్రాధాన్యత కల్పించినట్లు ముసాయిదాలో ప్రకటించబడిరది. అయితే, దీనిలో అత్యధికంగా కేంద్ర ప్రభుత్వ అధికారులే సభ్యులుగా ఉన్నారు. దేశంలోని 29 రాష్ట్రాలను 5 జోన్లుగా విభజించి ఒక్కొక్క జోనునుండి ఒక సభ్యునికి యేడాదిపాటు రొటేషన్ పద్ధతిపై కమిటీలో సభ్యత్వం కల్పించారు. జోన్ ఒకటిలో 7 రాష్ట్రాలున్నాయి. అందులో తెలంగాణ ఒకటి. అందువల్ల, రొటేషన్ పద్ధతిపై తెలంగాణకు 7 సంవత్సరాలల్లో ఒక సంవత్సరం కమిటీలో ప్రాతినిధ్యం ఉంటుంది. అయితే, విత్తన చట్టం అమలులో కేంద్ర విత్తన కమిటీకే రకాల రిజిస్ట్రేషన్, ఇతర ప్రధాన హక్కులు కేటాయించింది. ఫలితంగా, రాష్ట్ర ప్రధాన హక్కు "రకాల గుర్తింపు" రిజిస్ట్రేషన్ తీసివేయబడిరది. రాష్ట్ర విత్తన కమిటీకి (క్లాజ్ 10 ద్వారా) కేవలం సిఫారస్ చేసే అధికారం మాత్రమే ఇవ్వబడిరది.

క్లాజ్-6 (ఎ) ద్వారా కేంద్ర విత్తన కమిటీకి కనీస మినిమం జర్మినేషన్ (మొలకెత్తె స్వభావం) నిర్దేశించబడిరది. అలాగే, జన్యుస్వచ్ఛత, భౌతిక స్వచ్ఛత, ఇతర గుణగణాలు, విత్తన ఆరోగ్యం, నాణ్యతా ప్రమాణాలను నిర్దేశించే అధికారం కేంద్ర విత్తన కమిటీకి అప్పగించబడిరది. గత చట్టాలతో కూడా ఇదే విధంగా చెప్పి ఆ తర్వాత దీనిని 60శాతానికి తగ్గించే అవకాశం కల్పించారు. వాస్తవానికి జర్మినేషన్ కనీసం 80శాతం ఉండాలి. విత్తన స్వచ్ఛతకు గ్యారంటీ (ప్యూరిటీ) ఉండాలి. కానీ ఈ నిబంధనలకు అంత ప్రాముఖ్యత ఇవ్వలేదు.

**రాష్ట్రాల హక్కులు :**

రాష్ట్ర విత్తన రిజిస్ట్రేషన్ హక్కులకు బిల్లులో స్థానం కల్పించాలి: వ్యవసాయం రాజ్యాంగంలో రాష్ట్రాల జాబితాల్లో ఉన్నందున ఈ రిజిస్ట్రేషన్ హక్కు రాష్ట్ర పరిధిలో ఖచ్చితంగా ఉండాలి. ఈ విషయంలో రాజీపడకూడదు. అప్పుడే, రైతులకు అనువైన విత్తనాల ఎంపిక, సాగులో న్యాయం జరుగుతుంది. ఇదే విధంగా, రాష్ట్ర వ్యవసాయ విద్యాలయం (విద్యాలయాలు), వాటి పరిశోధన

సంస్థలు, ఇతర సంస్థలు రూపొందించిన కొత్త రకాలు రాష్ట్ర విత్తన కమిటీ ఆమోదంతో రాష్ట్ర పరిధిలో సాగుకు విడుదల చేసే అవకాశం బిల్లులో ఉండాలి. ప్రభుత్వ నిధులతో పనిచేస్తున్న సంస్థలు స్వయం ధృవీకరణతో విత్తనాలను రైతులకు నేరుగా సరఫరా చేసే అధికారం కలిగి ఉండొచ్చు. అలాగే, కేంద్ర స్థాయిలో పనిచేస్తున్న ఐసిఎఆర్, ఇతర కేంద్ర పరిశోధన సంస్థలు, ప్రభుత్వ నిధులతో పనిచేసే ఇతర సంస్థలు నేరుగా తాము రూపొందించి, ఉత్పత్తి చేసిన విత్తనాలను స్వయం ధృవీకరణతో రైతుల సాగుకు ఇవ్వగలగాలి. ప్రైవేట్ సంస్థలకు స్వయం ధృవీకరణతో విత్తనాలను అమ్మే అవకాశం కలిపించకూడదు. ఒక వేళ కలిపిస్తే, విత్తనం విఫలమై రైతుకు నష్టం కలిగించినప్పుడు, అట్టి రైతుకు తప్పని సరిగా నష్ట పరిహారం చెల్లించే ఏర్పాటు బిల్లులో పెట్టాలి. ఈ సూచనలకు అనుగుణంగా: ముసాయిదా బిల్లును సవరించాలి.

"రాష్ట్ర విత్తన కమిటీ"లో చైర్మన్‌కాక మరో15 మందితో ఏర్పాటు చేయాలని సెక్షన్-10 నిర్దేశిస్తుంది. వాస్తవానికి విత్తన పరిశోధనలు, ఉత్పత్తి రాష్ట్రాలలోనే జరుగుతుంది. ఇందుకు యూనివర్సిటీలు ప్రాధాన్యత కలిగి ఉన్నాయి. విత్తన పరిశోధనకు తెలంగాణలో 27 పరిశోధన కేంద్రాలు ఉన్నాయి. వాటికి ఐసిఎఆర్ గుర్తింపు కూడా ఉంది. అందువలన, రాష్ట్రంలో వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ నిధులతో పనిచేసే పరిశోధన సంస్థలు రూపొందించిన విత్తనాల రిజిస్ట్రేషన్‌కు కేంద్ర విత్తన కమిటీకి పరిమితం చేయడం సరికాదు. ఈ అధికారం రాష్ట్ర విత్తనకమిటీకి ఉండాలి. ఇతర సంస్థలు రూపొందించిన విత్తన రకాలసాగు కూడా రాష్ట్ర విత్తన కమిటీ ఆమోదానికి లోబడి ఉండాలి.

**జాతీయ విత్తన రకాలు :**

ఒకరాష్ట్రం కన్న ఎక్కువ రాష్ట్రాలకు సాగుకు అనుమతి ఉంటే, అట్టి రకాలను జాతీయ విత్తన రకాలుగా గుర్తించబడుతాయని క్లాజ్-2(క్యూ) నిర్దేశిస్తుంది. దీని ఫలితంగా ఏ రెండు రాష్ట్రాలో గుర్తింపు పొందిన రకం అదే పేరుతో తెలంగాణలో కూడా సాగుకు విడుదల చేసే అవకాశం ఉంది. అయితే, వ్యవసాయ సాంకేతికం, ముఖ్యంగా పంట రకాలు, స్థానిక తత్వం కలిగి ఉన్నాయి. ఒక వ్యవసాయ వాతావరణ మండలంలో బాగా దిగుబడి ఇచ్చిన రకం మరో వ్యవసాయ వాతావరణ జోన్‌లో అధిక దిగుబడి ఇవ్వకపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అందువలన, జాతీయ రకాలుగా విత్తనం గుర్తింపు పొందినప్పటికీ, లేదా ఇతర దేశాలనుండి దిగుబడి అయినప్పుడు, తెలంగాణ రాష్ట్రంలో విధిగా ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో క్షేత్రపరీక్ష చేసిన తర్వాత మాత్రమే ఇటువంటి రకాలకు తెలంగాణలో సాగుకు అనుమతి ఇవ్వాలి. లేకపోతే, రైతులు నష్టపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీనికి అనుగుణంగా బిల్లును సవరించాలి.

విత్తన రిజిస్ట్రేషన్‌కు ఇతర సంస్థలకు అధికారం ఇచ్చే ప్రతిపాధన: ముసాయిదా బిల్లు 12వ క్లాజ్ రెండో ప్రొవిజో ద్వారా కేంద్ర వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో నేరుగా నియంత్రించి, ఇతరులకు కూడా కొత్త రకాలను రిజిస్ట్రేషన్ చేసే అవకాశం కల్పించబడిరది. ఇది చాలా ప్రమాధకరమైన ప్రతిపాధన. రిజిస్ట్రేషన్ చేసే అధికారం ప్రభుత్వ ఆధీనంలో ఉండి, పనిచేస్తున్న ఇతరులకు అప్పగించడం అంటే ఇది ఒక విధమైన "ఔట్ సోర్సింగ్ (బయటివారికి పని అప్పగించడం)". ఈ ప్రొవిజన్‌ను ప్రైవేట్ కంపెనీలు దురుపయోగం చేసే అవకాశం ఉంది. అందువల్ల, దీనిని బిల్లులో తొలగించాలి.

**ఏ ఇతర దేశంలోనైనా సాగు విలువ, ఉపయోగం (వాల్యూ ఫర్ కల్టివేషన్ ఆండ్‌యూజ్) : అంగీకరించకూడదు.**

విత్తన రకాల వినియోగం సాగు విలువ, ఉపయోగాన్ని నిర్ధారించటానికి సెక్షన్- 16 (3)లో ప్రపంచంలో ఏ ఇతర దేశంలోనైనా, ఎక్కడైనా విత్తన ట్రయల్స్‌కు అనుమతించే అవకాశం కల్పించబడిరది. ఇది చాలా ప్రమాదకరమైంది. వివిధ పంటల రకాలపై వాతావరణ పరిస్థితులు నేరుగా ప్రభావితం చేస్తాయి. అందువల్ల, మనదేశంలోనే పలు వ్యవసాయ వాతావరణ మండళ్లు గుర్తించబడ్డాయి. ఇక ఏదో ఇతర దేశంలో వేరుగా ఉండే వ్యవసాయ వాతావరణ పరిస్థితులలో అంచనా వేసిన వివిధ రకాల సాగు విలువ, వినియోగం మన దేశంలో సరిపోదు. ఏ రకాన్ని మన దేశంలో సాగుకు అనుమతి ఇవ్వాలన్నా దానికి సంబంధించిన వ్యవసాయ వాతావరణ మండలంలో సాగు, ఉపయోగం విలువలకు అంచనా వేసిన తర్వాత మాత్రమే అనుమతి ఇవ్వాలి. ఈ విషయంలో ఎటువంటి రాజీ తగదు. తప్పు నిర్ణయం జరిగి రైతు నష్టపోతే ఎవరు నష్ట పరిహారం చెల్లిస్తారు?

**క్వారంటీన్ నిర్వాహణ :**

సెక్షన్ - 33 లో విదేశాల నుండి దిగుమతి అయ్యె విత్తనాలను 21రోజుల క్వారెంటీన్‌కు అవకాశం కల్పించబడిరది. దీనిని కఠినంగా అమలు చేయాలి. గతంలో జరిగిన పొరపాట్ల వల్ల విదేశాల నుండి కలుపు మొక్కలు-గొల్లబామ, సర్కారు తుమ్మ లాంటివి విస్తారంగా వచ్చాయి. వీటితోపాటు బర్డ్‌ఫ్లూ, మ్యాడ్‌కౌ, మౌత్‌డిసీజ్, గాలికుంటు వ్యాధి, గులాభిరంగు పురుగు, తామర లాంటి జబ్బులు విదేశాల నుండి దిగుమతయ్యాయి. నేడు అవి మన రైతులను పట్టి పీడిస్తున్నాయి. ఎరువుల కన్న క్రిమీసంహారక మందులకే నేడు ఎక్కువగా ఖర్చు పెట్టాల్సి వస్తున్నది. దీనికి అనుగుణంగా ముసాయిదా బిల్లును పటిష్టపరచాలి. మోన్‌శాంటో కంపెనీలు రసాయనాలను తయారు చేసి కోట్ల లాభాలు ఆర్జిస్తున్నాయి.

ఐసిఎఆర్, దాని సంస్థలు, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, వాటి సంస్థలు - స్వయం ధృవీకరణపై కొత్త విత్తనాలను రైతులకు నేరుగా అమ్మేఅవకాశం కల్పించాలి.

క్లాజ్-21 (1) రిజిస్టర్ చేసిన విత్తన అమ్మకాల నియంత్రణకు సంబంధించిన క్లాజ్‌లో దిగుమతి, ఎగుమతులకు అవకాశం కల్పించబడిరది. ఈ దిగుమతులపై ఎలాంటి నియంత్రణను బిల్లులో చేర్చలేదు. ఎటువంటి సందర్భాల్లో విత్తనాల్ని ఎగుమతులను చేసుకోవచ్చు అనే కండీషన్లనుకూడా ఏమాత్రం పట్టించుకోలేదు. ఇది భారత రైతులకు, ఆహార పోషక భద్రతలకు చాలా ప్రమాధకరం. ఎట్టి పరిస్థితుల్లో ఏ పంటల ఏ రకాలను దిగుమతి చేసుకోవచ్చే అనే దానికి స్పష్టమైన నియమాలు చట్టరూపంలో ఉండాలి. ఈ మేరకు బిల్లును మార్చాలి.

ఇదే విధంగా, ప్రైవేట్ సంస్థలు, పబ్లిక్ సంస్థలు విత్తనాల్ని అమ్మేటప్పుడు ఒకే విధంగా గుర్తించబడ్డాయి. కేంద్ర, రాష్ట్రాల విద్యాలయాలు పరిశోధన సంస్థలు అత్యంత నిపుణులను, సమర్థతను కలిగి ఉన్నాయి. ఇంతవరకు ఈ సంస్థలు సరఫరా చేసిన విత్తనాలతో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగలేదు. అందువల్ల, ఈ సంస్థల విత్తనోత్పత్తులకు కేవలం స్వయం ధృవీకరణతో రైతులకు నేరుగా విత్తనాల్ని అందించే విధంగా బిల్లును మార్చాలి.

ప్రైవేట్ విత్తన వ్యాపార సంస్థలు స్వయం ధృవీకరణపై రైతులకు విత్తనాలు అమ్మకాన్ని అనుమతించడం ప్రమాదంతో కూడుకుంది. విత్తన విషయాల్లో ఈ సంస్థలు అమ్మే విత్తనాల వల్లే రైతులు ఫలు నష్టాలను, కష్టాలను ఎదుర్కొంటున్నారు. అందువల్ల, ఈ సంస్థలు తమ విత్తనాల్ని తప్పనిసరిగా విత్తన ధృవీకరణ సంస్థ ద్వారా సర్టిఫికేట్ పొందిన తర్వాత మాత్రమే విత్తనాల్ని అమ్మే అవకాశం కల్పించాలి. ఒక వేళ వీటికి సొంత ధృవీకరణ అవకాశం కల్పిస్తే, వీరి విత్తనం వల్ల రైతు నష్టపోయిన సంధార్భాల్లో నష్ట పరిహారం ఆయా కంపెనీ చెల్లించేలా బిల్లును సవరించాలి.

**విత్తన ధరల నియంత్రణ :**

ముసాయిదాలో బిల్లులో క్లాజ్ - 22లో కేవలం ఎమర్జెన్సీ వచ్చినప్పుడు మాత్రమే విత్తన ధరల నియంత్రణకు అవకాశం కల్పించబడిరది. కేంద్ర వ్యవసాయోత్పత్తుల ఖర్చులు, ధరల నియంత్రణ కమిషన్ తాజా ధరల నివేధికలను గమనిస్తే విత్తన ధరలు ప్రతి సంవత్సరం ఇతర ఖర్చుల కన్న వేగంగా పెరుగుతున్నాయి. ఇదే సమయంలో, విత్తన కంపెనీలు విత్తన రైతులకు చెల్లించే ధరలు తక్కువగా ఉంటున్నాయి. ఫలితంగా, ఒక వైపు విత్తనోత్పత్తి రైతులు సంక్షోబ పరిస్థితులను ఎదుర్కొంటుండగా పంటల్ని వాణిజ్య స్థాయిలో పండిరచే రైతులు కూడా వేగంగా పెరుగుతున్న విత్తన ధరలతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ దుస్థితి కేవలం విత్తన కంపెనీల అధిక లాభాపేక్ష వలన కలుగుతోంది. ఈ దుస్థితిని సవరించటానికి విత్తన ధరలపై రాష్ట్ర ప్రభుత్వాలకు ఖచ్ఛితంగా విత్తన ధరల నియంత్రణ అధికారం ఉండాలి. విత్తన సేకరణ ధరలకు, విత్తన అమ్మకం ధరలకు, నేరుగా సంబంధాన్ని బిల్లులో నిర్ధేశించాలి. ఆయా పంటలను బట్టి ఇది మారుతుంది. అదే విధంగా, విత్తన ధరకు, ఆ విత్తనాల ఉత్పత్తుల ధరలకు కూడా సంబంధం ఉండాలి. బీటి పత్తి విత్తనాల ఉత్పత్తిలో ప్రారంభంలో అధిక రాయల్టివలన 450 గ్రాముల విత్తన ప్యాకెట్ ధర రూ.1800లకు పైగా నిర్ణయించబడిరది. రైతుల ఒత్తిడి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఒత్తిడితో రాయల్టిభారం తగ్గించబడిరది. ఆ సందర్భంలో ఇటు రైతులు, అటు ప్రభుత్వం కంపెనీల నుండి ఎన్నో కేసులు ఎదుర్కోవాల్సి వచ్చింది. కొన్ని కేసులు ఇప్పటికీ కోర్టులో ఉన్నాయి. అందువల్ల, రాయల్టి చెల్లించాల్సిన సందర్భంలో "సన్‌సెట్ క్లాజ్"ను అనివార్యంగా బిల్లులో చేర్చాలి. విత్తన ధరల నియంత్రణ లేకుండా విత్తన చట్టం రైతులకు ఏమాత్రం సహాయకారిగా ఉండదు.

విదేశాలల్లో సీడ్ సర్టిఫికేషన్ ఏజెన్సీల గుర్తింపు :

క్లాజ్ - 27 ద్వారా ఈ అవకాశం కల్పించబడిరది. ఇది ఏ మాత్రం అంగీకారం కాదు. ముఖ్యంగా, వ్యవసాయ వాతావరణ మండలాల్లో ఉన్న తేడాలు, ఈ తేడాలు ఆయా రకాల దిగుబడులు, చీడ, పీడలపై గల దుష్ప్రభావాలను గమనంలో ఉంచుకోవాలి. ఏ వ్యవసాయ వాతావరణ మండలంలో నైనా ఎద్కైనా రకాన్ని సాగుకు గుర్తించి, అనుమతించాలంటే దానిని తప్పని సరిగా సాగు ప్రాంతానికి సంబంధించిన వ్యవసాయ వాతావరణ మండలంలో "సాగు విలువ ఉపయోగం"పై ప్రభుత్వ బడ్జెట్‌తో నడిచే సంస్థలో తప్పనిసరిగా అంచనా వేయాలి. అప్పుడే ఆయా రకాల సాగును అనుమతించాలి.

**విత్తనలోపం వల్ల నష్టం కలిగినప్పుడు రైతుకు పరిహార చెల్లింపు :**

ముసాయిదా బిల్లులో నాణ్యత లేని విత్తనాలు లేక తప్పు బ్రాండ్‌తో విత్తనం అమ్మకం వలన రైతులు పంట నష్టపోయిన సందర్భాలలో పరిహార చెల్లింపుకు ఎటువంటి ప్రతిపాధన లేదు. కేవలం కంపెనీలపై నామమాత్రపు పెనాల్టీ విధించేందుకు ఏర్పాటు ఉంది. కోట్లకొద్ది వ్యాపారం చేసే కంపెనీల మీద కొన్ని వేలు లేదా లక్షల రూపాయలు పెనాల్టీ ఏమాత్రం దుస్థితిని నివారించలేదు. అందువల్ల, బిల్లులో తప్పుచేసిన కంపెనీలపై పెనాల్టీని పెంచడంతోపాటు బాధ్యులను శిక్షించే ఏర్పాటు ఉండాలి. ఆ కంపెనీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలి. వ్యవసాయ రంగం రాజ్యాంగంలో రాష్ట్రాలకు సంబంధించినందున, విత్తన రిజిస్ట్రేషన్, నియంత్రణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల హక్కు తగ్గింపును ఎట్టి పరిస్థితుల్లోను అంగీకరించకూడదు.

విత్తనోత్పత్తి, ధృవీకరణ, రిజిస్ట్రేషన్, మరియు ధరల నిర్ణయం, రాష్ట్ర జాబితాలో ఉంచాలి. వాతావరణ జోన్స్‌లలోనే విత్తనాల ట్రయల్స్ జరపాలి. కంపెనీలు రైతులను మోసగించినచో లేక లోపబూయిష్ట విత్తనాలను సరఫరా చేస్తే రైతుకు జరిగిన నష్టాన్ని కంపెనీలు చెల్లించాలి. వాటి లైసెన్స్‌ను రద్దుచేయాలి. తిరిగి మంచి విత్తనాలను రైతులకు సరఫరా చేయాలి.

విత్తనోత్పత్తి రైతులతో కంపెనీలు "మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండిరగ్" ఒప్పంధాన్ని రాష్ట్ర వ్యవసాయ కమీషనర్ దగ్గర డిపాజిట్ చేయాలి. ఒప్పంధానికి బిన్నంగా ఎవరూ అతిక్రమించకుండా నిఘా వ్యవస్థ ఉండాలి. నేరాలను నెల రోజులల్లో పరిష్కరించాలి. దేశంలోని రైతులకు కావాల్సిన విత్తనాలను ఎఫ్-1 హైబ్రీడ్, సర్టిఫైడ్ సీడ్ పంపిణీ జరిగిన తర్వాతనే విదేశాలకు ఎగుమతిని అనుమతించాలి.

విత్తన నియంత్రణ: రాష్ట్రంలో జరుగుతున్న విత్తన పరిశోధనలను, పరిశోధన కేంద్రాలు, ల్యాబ్ సెంటర్లపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలి. నాణ్యత లేని విత్తనాల వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించి బాధ్యులపై చట్టపరచర్యలు చేపట్టడానికి వీలుగా చట్టంలో నిబంధనలు ఉండాలి. వాటిని అమలు జరిపే యంత్రాంగం ఉండాలి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి ఇది చాలా అవసరం. దేశ విత్తనోత్పత్తిలో రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంది. "విత్తన గోదామ్‌గా" చేయాలని గతంలో అనేక ప్రణాళికలను ప్రభుత్వం రూపొందించి విఫలమైంది. ప్రస్తుత ముసాయిదా బిల్లును రాష్ట్ర వ్యవసాయ శాఖ అధ్యయనం చేసి, రాష్ట్రాల హక్కులను కాపాడే విధంగా సవరణలు కేంద్రానికి పంపించాలి.



– మూడ్ శోభన్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి 9949725951

## మరిపెడ మండలం లో ఏకగ్రీవం ఐన కాంగ్రెస్ సర్పంచ్



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా,07 డిసెంబర్ : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ధరావత్ తండా గ్రామ పంచాయతీకి ఒకే నామినేషన్ రావడంతో సర్పంచ్ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ధరావత్ తండాకు చెందిన కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి దరావత్ తేజ్యా ఒక్కడే నామినేషన్ దాఖలు చేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్బంగా తేజ్య నాయక్ మాట్లాడుతూ తండా అభివ ృద్ధి కోసం పనిచేస్తానని మా తండా లో గ్రామ పంచాయతీ కి రెండు గుంటల భూమి ని, అదే విధంగా సి సి రోడ్డు ను వేపిస్తా అని, ముందు రోజులు లలో తండాను ఏమ్మెల్యే రామచంద్ర నాయక్, జిల్లా నాయకులు వంటికొమ్ము యుగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అభివ ృద్ధి పథం లోకి తీసుకెళ్తా అని తెలిపారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం ను తండా వాసులకు వచ్చే విధంగా చూస్తా అని అన్నారు.

## గాలివారిగూడెం వెళ్లే దారిలో పొంచి ఉన్న ప్రమాదం

### •దారి పక్కన బావికి రక్షణ గోడ ఏర్పాటు చేయాలి



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా,07 డిసెంబర్ :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గాలివారిగూడెం గ్రామ పంచాయతీ కి వెళ్లే పంచాయతీ రాజ్ రోడ్డు కు వెళ్లే ప్రధాన రహదారిలో రోడ్డు ప్రక్కన ప్రమాదకరంగా ఉన్న వ్యవసాయ బావికి రక్షణ గోడ ఏర్పాటు చేయాలని వాహనదారులు, గ్రామస్తులు,విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. రోడ్డు పక్కనే బావి ఉండటంతో వెళ్లే దారిలో బావికి అడ్డుగా ఎలాంటి చాటు లేక బావి ఓపెన్గా ఉండటంతో ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంగుండా ప్రజలు, వాహనదారులు మరిపెడ బంగ్లా, మహబూబాబాద్, ప్రాంతాలకు వెళ్లే వాహనదారులకు మూల మలుపు సమీపంలో ఉన్న బావితో ప్రమాదాలు పొంచి ఉన్నాయని, గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న బావి కి ఇనుప కంచెలు కానీ అడ్డుగా గోడ కానీ నిర్మాణం చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

# కార్మికుల మెడపై నాలుగు లేబర్ కోడ్ల కత్తి



**● హక్కుల కోసం కొట్లాట తప్పదు**

**● సంఘటితంగా సమైఖ్యంగా సమరశీల పోరాటాలు**

**● సీఐటీయూ బహిరంగ సభలో ఉమ్మడి సీఐటీయూ పూర్వ కార్యదర్శి బీవీ రాఘవులు**

తెలుగు గళం,మెదక్,07 డిసెంబర్ :కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక హక్కుల్ని కాలరాస్తూ తెచ్చిందని ఉమ్మడ్ని రాష్ట్ర సీఐటీయూ పూర్వ ప్రధాన కార్యదర్శి, సీపీఐ(ఎం) పొలిట్బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు విమర్శించారు.

సీఐటీయూ తెలంగాణ ఐదో రాష్ట్ర మహాసభలను ఆధివ్నరం నుంచి బుధవ్నేరం వరకు మెదక్ పట్టణంలో నిర్వహిస్తున్నురు. ఈ నేపథ్యలో మహాసభల ముందురోజైన ఆదివారం మెదక్ పట్టణంలో వ్యవసాయ మార్కెట్ నుంచి చిల్డ్రన్ పార్కు వరకు కార్మికులు భారీ ప్రదర్శన నిర్వహించ్నారు. ఈ ప్రదర్శనకు ముందుభాగంలో సీఐటీయూ అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కెవామలత, బీవీ రాఘవులు, సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం సాయిబుబు, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్, ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య, ఎస్వీ రమ, జె వెంకటేశ్, జె మల్లిఖార్జున్ రాష్ట్ర ఆఫీసు బేరర్లు నడవగా కార్మికుల ఎర్ర కవాతు సాగింది.

అనంతరం రాష్ట సీఐటీయూ అధ్యక్షులు చుక్క రాములు అధ్యక్షతన జరిగిన బహిరంగం సభలో బీవీ రాఘవులు మాట్లాడుతూ కార్మిక హక్కులను హరించే కార్మిక కోడ్లను తీసుకొచ్చి ఆయా రాష్ట్రాలు అమలు చేయాలని వత్తిడి తెస్తుందని చెప్పారు. ఈ కోడ్లను తీసుకున్నావటంలో మతలబు ఎంటి? అన్నింటిని తక్షణం అమలు చేయాలని ఎందుకు పట్టుబడుతోంది? ఈ విషయాన్ని కార్మికులు అర్థం చేసుకోచేసుకోవాలని సూచించ్నారు. ఈ దేశంలో ఉ న్న కోట్లాది మంది కార్మికులు కార్మిక చట్టాలను సవరించాలని అడిగారా? ఆ చట్టాలను తీసుకొచ్చి కార్మికులకు ప్రయోజనం చేకూరుతుందని ఎవరు మోడీని మొరపెట్టుకున్నారా? అలాంటిది ఏమీ లేదే.. కానీ.. ఇంత ఆదరాబాదరగా ఎందుకు ఈ కోడ్లను ప్రభుత్వం తీసుకొచ్చిందనేది ఆలోసించాలన్నారు.

కార్పొరేట్ల లాభాలకు ఆటంకంగా ఉన్న కార్మిక చట్టాలను సవరించాలని ఎవరు మోడీని వత్తిడి చేస్తున్నారని చెప్పారు. దానికి అంగీకరించ్నాడు కాబట్టే ఆయనను అధికారంలోకి తీసుకొచ్చారని చెప్పారు. కార్మికులను అణచడంలో సమర్థత కలిగిన నాయకుడు మోడీ అని కార్పొరేట్లు భావించ్నారు కాబట్టే.. వేల కోట్ల రూపాయలు ఫండ్ ఇచ్చి బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చారని చెప్పారు. మాట ప్రకారం ఆ చట్టాలను సవరించి పెట్టుబడ్ని దారులకు ప్రయోజనం చేకూర్చటంలో బీజేపీ ప్రభుత్వం కాస్త ఆలస్యం అయినందుకు ఎవరు మోడీపై కండ్లెర్ర చేస్తున్నరని చెప్పారు. ఇంత అసమర్థంగా ఉంటే ఎలా అని అన్నారు అసంతృప్తి వ్యక్తం చేయటంలో కనీస ప్రజాస్వామిక పద్దతులను పాటించకుండా అన్నింటిని తీసుకొచ్చారని చెప్పారు. కార్మికులకు హక్కులు లేకుండా చేస్తేనే సంపద కొల్లగొట్టొచ్చని ఎవరు భావిస్తున్నారు కాబట్టే ఈ లేబర్ కోడ్లను తీసుకొచ్చారని చెప్పారు. 2014 నుంచి రకరకాల ప్రయత్నలు చేసి 2019లో ఈ కోడ్లను తీసుకొచ్చారని వివరించ్నరు.

కార్మికుల ప్రయోజనాల కోసమే ఈ చట్టాలను సరళతరం చేశామని ప్రభుత్వం ప్రచ్నారం చేసుకుంటున్నదని చెప్పారు. ఇందులో ఎంత వ్నస్తవముందో అర్థం చేసుకోవ్నలన్నారు.

దేశంలో కార్మికుల వేతన్నలు, ఆదాయాలు ఏ మేరకు పెరుగుతున్నాయి? కార్పొరేట్ల ఆధాయాలు, లాభాలు ఏ విధంగా పెరుగుతున్నాయో పరిశీలించాలన్నరు. ప్రభుత్వ విధాన్నల వల్ల కార్మికుల నిజవేతన్నలు పడిపోతున్నాయని చెప్పారు. మరో పక్క ప్రతి ఏటా 70మంది శతస్ర కోటీశ్వరలవుతున్నారని తెలిపారు. ఈ కాలంలో 350మంది శతస్ర కోటీశ్వరులకు రూ.50లక్షల కోట్ల ఆస్తులు పెరిగాయని చెప్పారు. దేశ బడ్జెట్ కంటే వీరి ఆస్తులు, లాభాలే కూడా ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. అంబానీ, ఆధానీల ఆస్తులు లక్షల కోట్లు ఎలా పెరిగాయని ప్రశ్నించారు. దీన్ని బట్టి ఈ ప్రభుత్వం ఎవరి కోసం ఉందో అర్థం చేసుకోప్నలన్నరు. కార్పొరేట్లకు లాభాలు దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వం ఇప్పుడు లేబర్ కోడ్లు కార్మికుల ప్రయోజన్నల కోసమే తెచ్చిమంటే ఎలా నమ్మాలని ప్రశ్నించ్నారు. అందుకే కార్మికులు పోన్నాడకపోతే ఉన్న హక్కులు పోతాయన్నరు. కార్మికులు సమ్మె చేయకూడదనేది యాజమానుల కోరుకుంటున్నరనీ,

అందుకే ఆ హక్కును లేకుండా చేసి వ్నరిని సంతోషపెట్టే ప్రక్రియకు మోడీ సిద్దమయ్యారని చెప్పారు. ఇండిగో విమాన సర్వీసుల విషయమే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ అని చెప్పారు. ప్రభుత్వ రంగ సర్వీసులను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ఆయన పాటుపడుతున్నడని విమర్శించ్నారు.



మోడీ పెట్టుబడిదారులకు, భూస్వాములకు ఊడిగం చేస్తున్నాడని చెప్పారు. 8గంటల పని విధానం కోసం ఆన్నాడు పోరాడి సాధించుకున్న హక్కులను ఈ రోజు మోడీ ప్రభుత్వం సమాది కడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే 14,15గంటలు పనిచేయిస్తున్నారని తెలిపారు. స్కీమ్ వర్కర్లు గొడ్డు చాకిరి చేస్తున్నారన్నారు. వీరికి వేతనాలు పెంచేందుకు ఈ ప్రభుత్వాలు ఇష్టపడటం లేదని చెప్పారు. నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఇటీవల ఢిల్లీలో ఇండియాబ్లాక్ ఆధ్వర్యలో ఆందోళన జరిగిందని గుర్తు చేశారు. ఈ ఆందోళనలో బీఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. ఇండియా బ్లాక్ లో కీలక పాత్ర పోషిస్తున్న కాంగ్రెస్.. తెలంగాణలో వాటిని అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని సూచించారు. లేదా.. బీఆర్ఎస్ అయినా ఆ డిమాండ్ చేయాలని చెప్పారు.

విద్యా, వైద్యం కార్మికులకు అందని ద్రాక్షలా మారిందనీ, ఇప్పుడు ఈ కోడ్లను తీసుకున్నావటంతో కార్మికుల బతుకు పెనం నుంచి పొయిలో పడ్డట్టు అవుతుందని చెప్పారు.

డాక్టర్ కెవామలత మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లతో కార్మిక లోకం మెడపై కత్తి పెట్టినట్టేనని చెప్పారు. పాత చట్టాల్లో కార్మికుల రక్షణ కోసం ఉన్న కొద్దిపాటి అంశాలను కూడా తొలగించటం అంటే.. కార్పొరేట్ల లాభాల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న ప్రేమ అర్థమవుతున్నదని చెప్పారు. సుదీర్ఘ పోరాటాల వల్ల సాధించుకున్న ఆ చట్టాలను ధ్వంసం చేయడం మోడీకి తగునా? అని ప్రశ్నించారు. ఆ చట్టాల్లో కొన్ని లోపాలున్న.. పని ప్రదేశంలో హక్కులు, వేతనాలు, సామాజిక భద్రత, ఆరోగ్యం, రక్షణ, సంక్షేమం వంటి అంశాల దాన్ని ఎంతో కొంత రక్షణ కల్పిస్తున్నాయని చెప్పారు. అవి కార్పొరేట్ల లాభాలకు ఆటంకంగా ఉన్నాయనీ, అవి కూడా లేకుండా చేసేందుకు ఈ దుర్మర్గానికి పూనుకున్నదని విమర్శించ్నారు.

లేబర్ కోడ్ల పేరుతో నిర్వచన్నానికే తిలోదకాలిచ్చిందని చెప్పారు. 'చట్టం' అనే పేరు లేకుండా కోడ్లుగా మారాయి. ఇన్స్పెక్టర్ బదులుగా ఫెసిటేటర్ అని రూపాంతరం చేశారని పేర్కొన్నారు. తనిఖీలు ఉండొద్దనే కార్పొరేట్ల కోర్కెను మోడీ ఈ విధంగా తీరుగాఉన్నాయని చెప్పారు. కార్మిక చట్టాల్లోని జీతం, డీఏ, బోనస్, పీఎఫ్, ఈఎస్ఐ, తదితర ఏ ఒక్క అంశం అమలు జరగకపోయిన్న అధికారులు తనిఖీచేయాలన్నరు. ఇది ఇప్పటివరకూ చట్టాలు చేసే మార్గదర్శనమని చెప్పారు. కానీ ఇక ముందు యూనియన్లు ఫిర్యాదు చేసిన, కార్మికమకులు ఫిర్యాదు చేసిన్నా ఎలాంటి తనిఖీలు ఉ ఒడవని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక నుంచి ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ పైరుతో ఎన్ని సంవత్సరాలైన పర్మినెంట్ చేయకుండా పని చేయించుకునే విధానం అమల్లోకి వస్తుందని తెలిపారు. పైరు ఏది పెట్టిన్న కార్మికులను జీవతమంతా పర్మినెంట్ చేయకుందడా పని చేయించడమే లేబర్ కోడ్ల సారాంశమని వివరించారు. కొత్తగా తీసుకొచ్చిన లేబర్ కోడ్లలో స్కీమ్ వర్కర్ల, డొమెస్టిక్ వర్కర్లు, హెరీమ్ బేస్డ్ వర్కర్లు, వ్యవసాయాధారిత కూలీల గురించి ప్రస్తావించలేదని చెప్పారు. సామాజిక భద్రత పేరుతో అనేక సౌకర్యాలను తొలగించి, యాజమాన్య వర్గాలకు ప్రయోజనం చేకూర్చే చర్యలకు పాల్పడిందన్నారు. కార్మిక శక్తి నీతి ఎరుతో యాజమాన్యాలకు కార్మికులను బానిసలుగా మారుస్తున్నదని విమర్శించారు. అందుకే ఈ లేబర్ కోడ్లు ఒక మోసం దగా అని విమర్శించారు. రాబోయే కాలంలో మరింత ఉధృత పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఎం సాయిబాబు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల పాలిట ప్రమాద ఘంటికలని చెప్పారు. 29చట్టాలను సరళీకరించామనీ, సింపుల్ఫై చేశామని చెబుతుంటే కార్మికులు నమ్మేందుకు సిద్ధంగా లేదని చెప్పారు. కార్మిక కోడ్లలో ఉన్న నీతి.. నేతి బీరలో నేయిలాంటిదేనని ఎద్దేవా చేశారు. వ్యాపార సులభతరం అని చెబుతూనే.. కార్మికుల ప్రయోజనకోసమేనని చెప్పటం పొంతన లేని ప్రచారమని విమర్శించారు. ధర్మాల గురించి చెబుతున్నరు కదా.. ఏమీ అడక్కుండా పని చేయటమే ధర్మమా? హక్కులు, చట్టాలు ఎవరయ్య జాగీరు కాదని చెప్పారు. స్వాతంత్రోద్యమ కాలంలోనే కార్మిక హక్కులను సాధించుకున్నమని గుర్తు చేశారు. పార్లమెంటులో మందబలం ఉందనీ, మూతులకు మాస్కులు పెట్టుకున కాలంలో ఈ లేబర్ కోడ్లను తెరమీదకు తీసుకొచ్చారని తెలిపారు. కార్మికుల నిరసనలకు భయపడ్డ ఇంతకాలం ఆపిందనీ, బీహార్ ఎన్నికల తర్వాత అప్రజాస్వామికంగా వీటిని నోటిఫై చేసిందని చెప్పారు. ఈ దేశ సంపదను సృష్టిస్తున్న కోట్లాది మంది కార్మికులు, రైతులు, ఎలా బతకాలో ఈ ప్రభుత్వం ఆ లోచిస్తున్నదా? అని

ప్రశ్నించారు. వెయ్యి రూపాయాలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎలా బతుకున్నారని ప్రశ్నించ్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చే వేతనంతో ఆ కుటుంబాలు ఎలా జీవిస్తాయని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు, మంత్రులు ఎవరు తీసుకునే వేతన్నాలెన్ని? కార్మికులకు ఇచ్చే వేతన్నలు ఎంత? ఒక్క సారి ఆలోసించాలన్నరు. కేరళ ప్రభుత్వం ఆ లేబర్ కోడ్లను అమలు చేయబోమని చెప్పిందని గుర్తు చేశారు. 25 రాష్ట్రాల్లో 12గంటల పనిని అమలు చేసేందుకు అవకాశాలు కల్పించారని చెప్పారు.

తెలంగాణలో నేటి నుంచి గ్లోబల్ సమ్మిట్ నిర్వహించేందుకు సన్నహాలు చేసిందనీ, దీనికి అనేక మందిని పిలుస్తున్నురని చెప్పారు. ఈ సమ్మిట్ విజయానికి కారణమైన కార్మికుల బతుకుల గురించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు ఆలోసించటం లేదని ప్రశ్నించారు. ఈ సమ్మిటుకు కార్మిక సంఘాల ప్రతినిధులను ఎందుకు పిలవటం లేదని ప్రశ్నించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోండుతున్నామని చెబుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వనికి ఈ లేబర్ కోడ్లను ఈ రాష్ట్రంలో అమలు చేయబోమని చెప్పే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కార్మికుల హక్కులను అణిచి వేసిందనీ, కాంగ్రెస్ కూడా అదే విధంగా వ్యవహర్శిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ రెండు పార్టీలు బీజేపీ బాటలో నడుస్తానా? కార్మికుల పక్షం ఉంటాం? తెలసుకోపేలని చెప్పారు. మహాలక్ష్మి పథకం దాన్ని మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించటంతోనే ఆగకుండా..కార్మికుల సమస్యలతో పాటు ఆర్టీసీ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదనపు బస్సులను ఎందుకు పెంచటం లేదని ప్రశ్నించారు. సింగరేణిలో బకాయిలు పేరుకుపోతున్నయనీ, విద్యుత్ బిల్లుకు వ్యతిరేకంగా ఆ పార్టీల వైఖరి ప్రకటించ్నలన్నరు. అందుకే పాలక వ్నలు.. కార్మిక హక్కులను హరించే విధంగా, యాజమాన్యల ప్రయోజన్నలను కాపాడేందుకు దూకుడుగా ముందుకు వస్తున్నయనీ, వీటికి వ్యతిరేకంగా ఐక్యత మార్గంలో మన పోన్నిటాన్ని నడపాలని పిలుపునిచ్చిరు.

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మొత్తం కార్మిక వర్నానికి ఉచ్చు బిగుస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. యాజమానుల, కార్పొరేట్ల గరిసెల్లోకి లాభాల వరద పారించేందుకు నేడు లేబర్ కోడ్లను అమలు చేస్తున్నదని చెప్పారు. కార్మి క హక్కులను తుంగలో తొక్కుతున్న పాలకుల విధానాలపై



పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ లెబర్ కోడ్లను అమలు చేయబోమంటూ దిక్కరించాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్లో కార్మికుల పాత్రను రేవంత్ ప్రభుత్వం విస్మరించటం ఆయన వర్గ స్వభావాన్ని బైటపెట్టుకున్నడని చెప్పారు.

ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ శ్రమశక్తినీతి విధాన్నాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించి కార్మికులకు ధర్మ సుద్దులు చెబుతున్నదని విమర్శించ్నారు. దేశభక్తి అంటే పెట్టుబడిదారుల భక్తి తప్ప మరొకటి కాదన్నరు. భారతీయ కార్మికులు పవిత్రమైన ధర్మంగా తలవంచుకుని పనిచేయాలని మోడీ సూచిస్తున్నడని గుర్తు చేశారు. అంటే ఏ కార్మికుడు తమ హక్కుల గురించి, బతికే హక్కు గురించి, కుటుంబం బతకటానికి అవసరమైన వేతనం అడగటమంటే.. దర్శన్ని తప్పటంగా ప్రభుత్వం ప్రచ్నారం చేస్తుదని గుర్తు చేశారు. సోషలిజంలో అందరికీ తిండిబట్ట తదితర మౌలిక సౌకంశ్యాలు ఉండాలంటుంది. ఈ ప్రభుత్వం మాత్రం కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే విధాన్నాలను అమలు చేస్తున్నడని విమర్శించ్నారు. మోడీ మాత్రం విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నాడని వివరించ్నారు. తెలంగాణలో లక్షల మందికి ఇండ్లులేవని అధికార లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. మోడీ కూడా అదే చెబుతున్నాడు కదా? ఇండ్లు లేని ఎదలకు ఎందుకు ఇండ్లు కట్టించటం లేదని ప్రశ్నించ్నారు. మోడీ మాత్రం రూ.460కోట్ల ఇల్లు ఆయనకు అవసరమా? అని ప్రశ్నించారు. అదాని, అంబానీలకు కోట్ల విలువ చేసే ఇండ్లు అవసరమా? అని ప్రశ్నించ్నారు. పేదలు మరింత ఎదలుగా మారుతుంటే.. సంపనులు మరింత సంపనులవుతున్నరని చెప్పారు. ఎస్వీ రమ మాట్లాడుతూ రాష్టంలో స్కీం వర్కర్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నరు. వేతనాలు నిర్ణయించటంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించ్నారు. బీడీ కార్మికుల బతుకులు మరింత దుర్భరంగా ఉన్నయన్నారు. అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నరని ఆందోళన వ్యక్తం చేశారు.

సభలో రాష్ట్ర ఆఫీసు బేరర్లు, మెదక్ జిల్లా సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు బాలమణి, మల్లేశం, ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు అడివయ్య, తదితరులు పాల్గొన్నరు.



## ఈత చెట్టుపైనుండి జారిపడి గీత కార్మికుడు మృతి

తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా,07 డిసెంబర్ :మరిపెడ మండలం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన గౌడ సంఘం అధ్యక్షులు పోగుల సత్యం (60) ఆదివారం కల్లు గీసే క్రమంలో ఈత చెట్టుపైనుండి జారిపడి అక్కడికక్కడే దుర్మరణం చెందారు.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, పోగుల సత్యం రోజు మాదిరిగానే కల్లు గీత కోసం చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి జారిపడ్డారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆయన ఘటనాస్థలంలోనే మ ృతి చెందారు.మ ృతుడు పోగుల సత్యంకు ఇద్దరు భార్యలు, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆయన మరణంతో గ్రామంలో, గౌడ సంఘంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## హామీలను విస్మరించిన కాంగ్రెస్

### -మాజీ ఎమ్మెల్యే రాజయ్య



తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘన్ పూర్,డిసెంబర్ 7 :ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్ కు స్థానిక ఎన్నికలలో ఓట్లు అడిగే అర్హత లేదని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య అన్నారు.సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం జనగామ జిల్లా చిల్పూర్ మండలం కృష్ణాజి గూడెం, ఫతేపూర్, లింగంపల్లి, శ్రీపతి పల్లి గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తులం బంగారం, ఆడపిల్లలకి స్కూటీ,పెన్షన్ పెంపు, ప్రతి మహిళకు 2000 రూపాయలు మొదలైన హామీలేవని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడగడం సిగ్గుచేటు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను చూసి బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. శ్రీపతిపల్లిలో టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి బూరు సురేఖ మాట్లాడుతూ .. గ్రామంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇప్పించి ఉపాధి మార్గాలు చూపిస్తామని గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ కేశవరెడ్డి మనోజ్ రెడ్డి, మండల ఇంచార్జ్ మాలోత్ రమేష్ నాయక్, రంగు హరీష్, విష్ణు, రాకేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## "అందరినీ ప్రేమించు-ఎవ్వరిని ద్వేషించకు" నినాదంతో ప్రపంచ శాంతి ప్రచారం

### ● అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ ఆధ్వర్యంలో జాతీయ ప్రచార దినోత్సవం ఘనంగా నిర్వహణ



తెలుగు గళం న్యూస్ కంకిపాడు (ఉమ్మడి కృష్ణాజిల్లా),07 డిసెంబర్ :ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ అంతర్జాతీయ అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రపంచ శాంతి ప్రచార దినోత్సవాన్ని శనివారం ఉమ్మడి కృష్ణాజిల్లా కంకిపాడు మండలం కుందేరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు."అందరినీ ప్రేమించు-ఎవ్వరిని ద్వేషించకు"అనే నినాదంతో ప్రపంచ శాంతి స్థాపన లక్ష్యంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మానవసేవ కార్యక్రమాలు కూడా చేపట్టారు.అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ ప్రస్తుత ఖలీఫా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ నేతృత్వంలో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 220కు పైగా దేశాలలో శాంతి,సౌభ్రాతృత్వం కోసం సేవా కార్యక్రమాలు



నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ జిల్లా ఇన్చార్జ్ మహమ్మద్ యాకుబ్ పాషా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా సంబంధాల ప్రతినిధి మహమ్మద్ జావిద్ అహ్మద్ పాషా నేతృత్వం వహించారు.కార్యక్రమాన్ని ప్రజల సహకారంతో విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు.

## అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం



తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట/డిసెంబర్ 7: వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కడారిగూడెం, గ్రామ సర్పంచి అభ్యర్థిగా బిజెపి, పార్టీ నుండి కుందూరు లలిత, మహేందర్ రెడ్డి బరిలో ఉన్నారు. ఈ సందరరేగా కుందురు లలిత మహేందర్ రెడ్డి, మాట్లాడుతూ... దేవాదుల కెనాల్ ద్వారా రెండు పంటలకు రైతులకు నీళ్లు వచ్చే విధంగా ఇండ్లు లేని పేదలకు పక్కా గ ృహాలు నిర్మించి ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వ నిధులు ప్రత్యేక చొరవతో గ్రామానికి అందేలా పెండింగ్ లో ఉన్న ఆసరా పింఛన్లు వ ృద్ధాప్య వికలాంగుల పింఛన్లు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మంజూరు అయ్యేవిధంగా ఉజ్వల యోజన పథకం ద్వారా పేద ప్రజలకు గ్యాస్ పొయ్యిలు ఇప్పించడం ఉపాధి లేని యువతకు ప్రధానమంత్రి, ముద్ర యోజన ద్వారాలోన్ ఇప్పించడం యువతను వికాసం వైపుకు తీసుకువెళ్లడం ఆడపడుచులకు బతుకమ్మ పండుగ అయిన వేడుకల కోసం శాశ్వత వేదిక తయారు చేయడం ధర్మజాగరణ విశ్వహిందూ పరిషత్ ద్వారా సహకారం రామాలయం నిర్మాణం ఏర్పాటు చేయటం పిల్లలకు ఆటల గ్రౌండ్ ఏర్పాటు చేయడం కోసం ఎన్నో అభివ ృద్ధి పనులు చేస్తామని అన్నారు. డిసెంబర్ 11న మీ అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.


## మండలాల్లో ఎన్నికల వ్యయ పరిశీలకులు లావణ్య పర్యటన



తెలుగు గళం న్యూస్, భద్రాచలం/చర్ల-దుమ్ముగూడెం 07 డిసెంబర్ 25 :ఎన్నికల వ్యయ నియంత్రణలో భాగంగా ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ లావణ్య , ఎక్స్‌పెండిచర్ నోడల్ ఆఫీసర్ ఏ.వీ. రెడ్డి ఆదివారం దుమ్ముగూడెం మరియు చర్ల మండలాల్లో పర్యటనలు నిర్వహించారు.ముందుగా అధికారులు దుమ్ముగూడెం మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి (ఎంపీడీఓ) కార్యాలయాన్ని సందర్శించి, పోటీ చేస్తున్న అభ్యర్థుల నామినేషన్ పత్రాలు, ఎన్నికల వ్యయ నమోదు రిజిస్టర్లు, షాడో రిజిస్టర్, రసీదులు మరియు లావాదేవీల వివరాలను సమగ్రంగా పరిశీలించారు. వ్యయ పరిమితుల అమలు, పత్రాల నిర్వహణలో ఖచ్చితత్వం, మరియు పారదర్శక విధానాలపై సంబంధిత సిబ్బందికి సూచనలు అందజేశారు.తరువాత అధికారులు చర్ల మండలంలో కూడా వ్యయ రికార్డులను పరిశీలించి, అనంతరం పోటీ చేస్తున్న అభ్యర్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అభ్యర్థులు ఎన్నికల వ్యయ నియమావళిని కచ్చితంగా పాటించాలని, ప్రతి ఖర్చు లావాదేవీని తగిన ఆధారాలతో నమోదు చేయాలని, సమయానుసారంగా రిపోర్టులు సమర్పించాలని అధికారులు స్పష్టం చేశారు.ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత అత్యంత ముఖ్యమని, ఏవైనా లోపాలు ఉన్న పక్షంలో తక్షణమే సరిదిద్దాలని అధికారులు తెలిపారు.ఈ పర్యటనలో ఎలక్షన్ ఎక్స్‌పెండిచర్ టీములు, ఎంపీడీఓ సిబ్బంది మరియు సంబంధిత విభాగాధికారులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లోని రోడ్డుకు ట్రంప్ పేరు.. కేంద్రానికి లేఖ



తెలుగు గళం ,హైదరాబాద్,07 డిసెంబర్ :: నగరంలోని కీలక రోడ్లకు ప్రముఖ వ్యక్తులు, సంస్థల పేర్లు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. అవుటర్ రింగ్ రోడ్డు వద్ద రావిర్యాల నుంచి ఫ్యూచర్ సిటీ వరకు వంద మీటర్ల గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు రతన్ టాటా పేరు పెట్టాలని నిర్ణయించారు. రావిర్యాల ఇంటర్ ఛేంజ్‌కు ఇప్పటికే టాటా ఇంటర్‌చేంజ్ అని పేరు పెట్టారు. ప్రపంచంలోనే తొలిసారిగా ఓ రోడ్డుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ ముందు నుంచే వెళ్లే ప్రధాన రహదారికి డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ అని పేరు పెట్టాలని ప్రభుత్వం ప్రతిపాదన సిద్ధం చేసింది. తుది నిర్ణయం కోసం కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖకు, అమెరికా రాయబార కార్యాలయానికి ప్రభుత్వం లేఖలు రాయనుంది. ఐటీ కారిడార్‌లో ముఖ్యమైన రోడ్లకు గూగుల్ స్ట్రీట్, మైక్రోసాఫ్ట్ రోడ్, విప్రో జంక్షన్ పేర్లను ప్రభుత్వం పరిశీలిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రభావితవ్యక్తులు, ప్రముఖ కంపెనీల పేర్లను రహదారులకు పెట్టడం ద్వారా వారికి సముచిత గౌరవం ఇవ్వటంతో పాటు, హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపు వస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. ఆ రోడ్లపై ప్రయాణించే వారికి కూడా స్ఫూర్తిమంతంగా ఉంటుందనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ ప్రతిపాదన చేశారు.

## ఆదర్శవంత గ్రామంగా అభివృద్ధి చేస్తా




తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/డిసెంబర్ 7 : వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం గోపనపల్లి గ్రామానికి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నాంపల్లి విజయ అశోక్ బరిలో ఉన్నారు. ఈ సందరరేగా విజయ మాట్లాడుతూ గతంలో సర్పంచ్ చేసిన అనుభవం ఉంది గతంలో ఎన్నో మంచి పనులు చేశాము గ్రామానికి మరో మారు అవకాశం ఇస్తే గ్రామంలో ఉన్న సమస్యలకు పరిష్కరించే దిశగా ముందుకు తీసుకెళ్తానని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తానని గ్రామంలో డ్రైనేజీలు గాని సిసి రోడ్లు గాని పింఛన్లు రానివారికి పించిని వచ్చేటట్లు చేస్తానని ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటానని నేను హామీ ఇస్తున్నాను. గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు.

## గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ లుగా గెలిపించండి

**- జగ్గయ్యపేట, సుల్తాన్ పూర్, వెంకటేశ్వర్లపల్లి,రామన్నగూడెం తండా, జూబ్లీనగర్ గ్రామాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే జీఎస్సార్..**

**- ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్న ఎమ్మెల్యే..**



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి ఉమ్మడి రేగొండ,07 డిసెంబర్ :గ్రామాల అభివ ృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ లుగా గెలిపించుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మరియు రేగొండ మండలాల్లోని జగ్గయ్యపేట, సుల్తాన్ పూర్, వెంకటేశ్వర్లపల్లి, రామన్నగూడెం తండా, జూబ్లీనగర్ గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయా గ్రామాలల్లో ఏర్పాటు చేసిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలలో చేసిన అభివ ృద్ధి ఏమీ లేదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే చాలా అభివ ృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో నాయకులు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం క ృషి చేస్తోందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వివిధ అభివ ృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివ ృద్ధి పనులను చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, రెండు మండలాల కాంగ్రెస్ ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

## వెంకటాపురం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా -సర్పంచ్ అభ్యర్థి మారేపల్లి సురేష్



తెలుగు గళం న్యూస్ హన్మకొండ,07 డిసెంబర్ :హనుమకొండ జిల్లా అయినవోలు మండలం వెంకటాపురం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మారేపల్లి సురేష్ తమను గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి పూర్తి బాధ్యతగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.గ్రామంలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి,ఎంపీ కడియం కావ్యల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు.గ్రామంలో సీసీ రోడ్లు,డ్రైనేజీ,అంతర్గత రహదారులు తదితర అనేక మౌలిక సదుపాయాల సమస్యలు ఉన్నాయని,తాను గెలిస్తే వాటన్నింటినీ పరిష్కరించి అభివృద్ధి చేస్తానని చెప్పారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామానికి సరైన అభివృద్ధి జరగలేదని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల్లోనే ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక నిధులతో గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు.తాను విద్యావంతుడినని,గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని పేర్కొన్నారు.విద్యావంతుడైన నాయకుడిని సర్పంచ్‌గా ఎన్నుకుంటేనే గ్రామం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.కావున వెంకటాపురం గ్రామ ప్రజలు తనను అధిక మెజార్టీతో గెలిపించాలని మారేపల్లి సురేష్ ప్రజలను విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులు.. ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం

**- కొత్త మండలం కొత్తపల్లిగోరిని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతా..**

**- గాంధీనగర్, నిజాంపల్లి, కొత్తపల్లిగోరి గ్రామాలల్లో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**









తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి కొత్తపల్లిగోరి,07 డిసెంబర్ :కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులు.. ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం క ృషి చేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఆదివారం సాయంత్రం భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలం గాంధీనగర్, నిజాంపల్లి, కొత్తపల్లిగోరి గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయా గ్రామాలల్లో ఏర్పాటు చేసిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... కొత్తగా ఏర్పాటైన మండలం కొత్తపల్లిగోరిని అన్ని విధాలా అభివ ృద్ధి చేసి, నియోజకవర్గంలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే చాలా అభివ ృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో నాయకులు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం క ృషి చేస్తోందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వివిధ అభివ ృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు.

# ఇండిగో ఎయిర్‌లైన్స్‌పై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి: ఎంపీ చామల



తెలుగు గళం,హైదరాబాద్,07 డిసెంబర్ :: ఇండిగోఎయిర్ లైన్స్‌పై కేంద్రం ప్రభుత్వం, విమానయాన శాఖ చర్యలు తీసుకోవాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ డిమాండ్ చేశారు. విమాన ప్రయాణికుల ఇబ్బందులపై ఆయన మీడియాతో మాట్లాడారు. "దేశ వ్యాప్తంగా విమాన ప్రయాణికులు ఇబ్బందులు పడటానికి ఇండిగో యాజమాన్యం నిర్లక్ష్యమే ప్రధాన కారణం. గతేడాది డీజీసీఏ కొత్త రూల్స్ తెచ్చింది. ఆ నిబంధనలు అమలు కాకుండా కేంద్ర ప్రభుత్వంపై ఇండిగో ఒత్తిడి తెచ్చింది. కొత్త రూల్స్ అమలయితే పైలట్లు ఎక్కువమందిని తీసుకోవాల్సి వస్తుందని ఇండిగో ఎయిర్ లైన్స్ భావించింది.

ఏవియేషన్ ఇండస్ట్రీలో ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు 60శాతానికిపైగా వాటా ఉంది. డీజీసీఏ కొత్త రూల్స్‌పై ఇండిగో ఎయిర్ లైన్స్ కోర్టుల చుట్టూ తిరిగి కాలయాపన చేసింది. కొత్త నిబంధనలు అమలు చేయాలని కేంద్రం భావించినప్పుడు ఇండిగో దగ్గర సరిపడా స్టాఫ్ ఉన్నారా? లేదా? ఎయిర్ క్రాఫ్ట్ ఎన్ని ఉన్నాయి? ఎంతమంది ప్రయాణికులు బుక్ చేసుకున్నారు? అనే ఆలోచన విమానయాన శాఖ చేయాల్సింది. దేశంలో 60 శాతానికి పైగా వాటా ఉంది కాబట్టే మాపైన ఆంక్షలు ఎట్లా పెడతారని ఇండిగో భావించింది ఇండిగో ఫ్లైట్స్ ఎగరకపోతే దేశ వ్యాప్తంగా ప్రజలకు నష్టం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం దిగి వస్తుందని ఆ సంస్థ పట్టుదలకు పోయింది. దేశ వ్యాప్తంగా విమాన ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా, కేంద్ర విమానయాన శాఖామంత్రి రామ్మోహన్ నాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలి. ఇండిగో ఎయిర్ లైన్స్‌పై కేంద్రం ప్రభుత్వం, విమానయాన శాఖ చర్యలు తీసుకోవాలి" అని చామల కిరణ్ డిమాండ్ చేశారు.

# రేగొండ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు కట్టుబడి పని చేయాలి

**: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ ,07 డిసెంబర్ :రేగొండ గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గడ్డం విజయ సుధాకర్ ని భారీ మెజారిటీతో విజయం సాధింపజేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు.గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ,సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలోనే నిజమైన అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుంది అని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రేగొండ గ్రామం సహా భూపాలపల్లి నియోజకవర్గంలోని అనేక గ్రామాలు అభివృద్ధి లోపంతో నిలిచిపోయాయని విమర్శించారు.

కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండు సంవత్సరాల వ్యవధిలో గ్రామాలు మారుముఖం పట్టేలా పలు అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.గ్రామంలోని అన్ని వర్గాల నాయకులు, యువత, మహిళలు కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు.కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులు%%% ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# హ్యుమానిటీ ఫస్ట్ ఆధ్వర్యంలో అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి గృహోపకరణాల అందజేత

- **అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయిన కుటుంబానికి మానవతా సేవ**
- **కులమతాలకు అతీతంగా బాధిత కుటుంబానికి హ్యుమానిటీ ఫస్ట్ చేయూత**
- **బాధిత కుటుంబానికి అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ సహాయం**
- **అగ్నిప్రమాద బాధితులకు మానవ సేవే ఇస్లాం సందేశం**
- **గ్రామంలో మానవతా హృదయాన్ని చాటిన హ్యుమానిటీ ఫస్ట్ సేవలు**




తెలుగు గళం న్యూస్ మొవ్వ డిసెంబర్ 7: అంతర్జాతీయ అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీకి చెందిన"హ్యుమానిటీ ఫస్ట్"శాఖ ఆధ్వర్యంలో మొవ్వ మండలంలోని భట్లపెనుమర్రు గ్రామానికి చెందిన చదువుల లక్ష్మి కుటుంబానికి ఉచితంగా గృహోపకరణాలు అందజేశారు.నెల రోజుల క్రితం వారి ఇల్లు కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలిపోయిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి మానవతా దృక్పథంతో సహాయం అందించారు.ఈ సందర్భంగా హ్యుమానిటీ ఫస్ట్ శాఖ ఇన్‌చార్జి షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ..హ్యుమానిటీ ఫస్ట్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 52 దేశాల్లో సేవలను విస్తరించి ఉందని,1995లో హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ ఈ సంస్థను స్థాపించారని తెలిపారు.ప్రకృతి వైపరీత్యాలు,ప్రమాదాలు వంటి విపత్తుల సమయంలో కులమతాలకు అతీతంగా బాధితులను ఆదుకోవడమే తమ ముఖ్య లక్ష్యమని అన్నారు.కృష్ణాజిల్లా ఇన్‌చార్జి మహమ్మద్ యాకుబ్ పాషా మాట్లాడుతూ..అహ్మదీయ ముస్లిం సంఘాన్ని 1889లో హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ గారు పంజాబ్ రాష్ట్రంలోని ఖాదియాన్ పట్టణంలో స్థాపించారని తెలిపారు.ఇస్లాం మీద ఉన్న అపోహలను తొలగించి నిజమైన ఇస్లాం సందేశాన్ని ప్రపంచానికి పరిచయం చేయడమే ఈ సంఘం ముఖ్య ఉద్దేశమన్నారు.ఇస్లాంలో మానవ సేవలకు అత్యంత ప్రాముఖ్యత ఉందని,దైవ హక్కులతో పాటు దైవప్రాణుల హక్కులను కూడా చెల్లించేవారే నిజమైన ముస్లింలని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పేర్కొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో భట్లపెనుమర్రు ముస్లిం కమ్యూనిటీ అధ్యక్షుడు షేక్ మౌలాలి,గ్రామ పెద్దలు కొండేటి చంద్రశేఖర్,సురేష్ బాబు,షేక్ షరీఫ్,మీరావలీ,నాగూర్ బాబు,నాసిర్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ లోని విజయ డెయిరీ పాల శీతలీకరణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్






తెలుగు గళం న్యూస్ హన్మకొండ ,07 డిసెంబర్ :హనుమకొండ జిల్లా ధర్మసాగర్ లోని విజయ డెయిరీ పాల శీతలీకరణ కేంద్రాన్ని (పెద్ద మొత్తంలో పాలను చల్లగా నిల్వ చేసే కేంద్రం) జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా కేంద్రంలో జరుగుతున్న పాల శీతలీకరణ ప్రక్రియ,నాణ్యత పరీక్షలు,పాల సేకరణ విధానం,రైతులకు చెల్లింపుల తీరుపై సమగ్రంగా అధికారులు నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఈ కేంద్రంలో ఎంత సామర్థ్యంతో పాల శీతలీకరణ జరుపుతున్నారని,ఏయే గ్రామాల నుంచి పాలను సేకరిస్తున్నారని,ఈ కేంద్ర పరిధిలో ఎన్ని శీతలీకరణ కేంద్రాలు ఉన్నాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.విజయ డెయిరీ ఉప సంచాలకులు డాక్టర్ శ్రవణ్ కుమార్ స్పందిస్తూ,ఈ కేంద్రాన్ని 2008 సంవత్సరంలో 3000 లీటర్ల పాల శీతలీకరణ సామర్థ్యంతో స్థాపించామని, ప్రస్తుతం ధర్మసాగర్,వేలేరు మండలాల పరిధిలోని 20 గ్రామాల నుంచి ప్రతిరోజూ సుమారు 1700 లీటర్ల పాలను సేకరిస్తున్నామని తెలిపారు.వివిధ గ్రామాల నుంచి సేకరించిన పాలను ఇక్కడ ముందుగా చల్లబరిచి,అనంతరం ప్రతిరోజూ హనుమకొండ అలంకార్ జంక్షన్ సమీపంలోని విజయ డెయిరీ ప్రధాన ఉత్పత్తి కేంద్రానికి తరలించి,అక్కడ శుద్ధి ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత ప్యాకెట్ల రూపంలో ప్రజలకు అందిస్తున్నట్లు వివరించారు.అలాగే పాడి రైతులకు చెల్లిస్తున్న పాల బిల్లుల విధానం,రుసుముల చెల్లింపు తీరుపై జిల్లా కలెక్టర్ సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు.కేంద్రానికి సంబంధించిన పలు లెక్క పత్రాలను కూడా పరిశీలించారు.ధర్మసాగర్ పాల శీతలీకరణ కేంద్ర పరిధిలోని పాల సంఘాల అధ్యక్షులు,పాడి రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తమ సమస్యలపై రైతులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి మేన శ్రీను,కేంద్ర నిర్వాహకులు నాయక్,పాల సంఘాల అధ్యక్షులు సురేందర్, మహేందర్, బిక్షపతి, సతీష్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత మండలాల్లో ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

- **హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
- **హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో రెండో విడత మండలాల్లో రాండమైజేషన్,ఎన్నికల నిర్వహణపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష**



తెలుగు గళం న్యూస్ హనుమకొండ,07 డిసెంబర్ :హనుమకొండ జిల్లాలో రెండో విడతలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే ఐదు మండలాలకు ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల,కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు.ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు లో జిల్లాలో రెండో విడత మండలాల్లో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేసిన అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ..హనుమకొండ జిల్లాలో రెండో విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే ఐదు మండలాలైన ధర్మసాగర్,హసన్ పర్తి,ఐనవోలు,వేలేరు,పరకాల మండలాల్లో పోలింగ్ కేంద్రాల వారీగా రాండమైజేషన్లో పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు.రెండో విడత ర్యాండమైజేషన్ లో పోలింగ్ అధికారులు(పీవో- ప్రిసైడింగ్ ఆఫీసర్స్ )789,ఇతర పోలింగ్ అధికారులు (ఓపివో )1154లను ఆయా మండలాలకు కేటాయించినట్లు తెలిపారు.రెండో విడత మండలాలకు 1943మంది పీవో,ఓపివోలను కేటాయించగా,పోలింగ్ సిబ్బందికి భోజన వసతి కల్పించడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఎన్నికలలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా బాధ్యతలు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే మొదటి విడత,రెండో విడత మండలాల్లో బ్యాలెట్ బాక్సులు,పోస్టల్ బ్యాలెట్ల తరలింపు,ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లను జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ కలెక్టర్ కు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను,జడ్పీ సీఈవో రవి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది

**● ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వేయాలి**
**● పోస్టల్ బ్యాలెట్ కోసం ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు**
**● జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



తెలుగు గళం న్యూస్ జనగామ ,07 డిసెంబర్ :గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులు నిర్వహించనున్న ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునే సౌకర్యాన్ని కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.మొదటి,రెండవ,మూడవ విడతలుగా జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి,ఆయా మండలాల్లో ఓటరుగా నమోదు అయి,ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ప్రభుత్వ ఉద్యోగులు తాము ఓటరుగా నమోదు అయిన సంబంధిత మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ సౌకర్య కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు.

### పోస్టల్ బ్యాలెట్ తేదీలు

మొదటి విడత–డిసెంబర్ 9
రెండవ విడత–డిసెంబర్ 12
మూడవ విడత–డిసెంబర్ 15

అన్ని మండలాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు,ఓటర్ల జాబితా,వార్డు నంబర్ వివరాలు తెలియజేయడానికి ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.

### మొదటి విడత పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలు

చిల్పూర్–మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం
ఘన్పూర్–రైతు వేదిక
జాఫర్గడ్–తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల
లింగాల ఘనపూర్–మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం
రఘునాథపల్లి–మండల తహసీల్దార్ కార్యాలయం

ఈ కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు.

### అవసరమైన ధ్రువపత్రాలు

పోస్టల్ బ్యాలెట్ పొందేందుకు ఉద్యోగులు ఎన్నికల విధుల నియామక ఉత్తర్వుల ప్రతిని ఓటరు గుర్తింపు కార్డు ప్రతిని లేదా,ఏదైనా ఒక చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డును సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.పత్రాల ధృవీకరణ అనంతరం పోస్టల్ బ్యాలెట్ జారీ చేస్తారని,ఓటు వేసిన తరువాత బ్యాలెట్‌ను నిర్దేశిత కవరులో ఉంచి అక్కడ ఏర్పాటు చేసిన బ్యాలెట్ బాక్సులో వేయాలని సూచించారు.పోస్టల్ బ్యాలెట్–రెండవ దశ ప్రక్రియలో భాగంగా పాటించాల్సిన ముఖ్య సూచనలు–ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ విధానంపై పూర్తి అవగాహన కల్పించాలి.దరఖాస్తు పత్రం (ఫారం–14),నియామక ఉత్తర్వుల ప్రతీ,ఓటరు గుర్తింపు కార్డు లేదా ఇతర గుర్తింపు కార్డు తప్పనిసరిగా జత చేయాలి.పోస్టల్ బ్యాలెట్ జారీకి ముందు అన్ని పత్రాలను ఖచ్చితంగా ధృవీకరించాలి.పోస్టల్ బ్యాలెట్ జారీలో నమోదు పుస్తకంలో నమోదు చేసి,ఓటరు సంతకం తీసుకోవాలి.ఓటర్ల జాబితాలో“పోస్టల్ బ్యాలెట్” అని ఎర్ర సిరాతో నమోదు చేయాలి.ఫెసిలిటేషన్ కేంద్రంలో గోప్యత కలిగిన ఓటింగ్ గది,ముద్ర వేసిన బ్యాలెట్ బాక్స్ ఏర్పాటు చేయాలి.ధృవీకరణ పత్రంపై అధికారి ధ్రువీకరణ తప్పనిసరి.మొత్తం ప్రక్రియను పోలీసుల తనిఖీ అనంతరం వీడియో చిత్రీకరణతో నిర్వహించాలి.అభ్యర్థులు,పోలింగ్ ప్రతినిధులు కూర్చునేందుకు సౌకర్యం కల్పించాలి.

### దరఖాస్తు విధానం

అర్హులైన ఓటర్లు తమ నియోజకవర్గంలోని రిటర్నింగ్ అధికారి వద్దకు దరఖాస్తు పత్రం (ఫారం–14) నింపి,తమ ఓటరు నియోజకవర్గం ఉన్న మండల పరిషత్ కార్యాలయంలో సమర్పిస్తే అదే రోజు వెంటనే బ్యాలెట్ పేపర్ అందజేస్తారు.ఓటు వేసే విధానం–పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు–ధృవీకరణ పత్రం (ఫారం–17),బ్యాలెట్ పేపర్–అంతర్గత కవరు (ఫారం–18),బాహ్య కవరు (ఫారం–19)అందజేస్తారు.బ్యాలెట్ పేపర్లో ఓటు వేసి అంతర్గత కవర్లో ఉంచి సీల్ వేయాలి.ధృవీకరణ పత్రం,బ్యాలెట్ పేపర్ కలిగిన కవరును బాహ్య కవర్లో ఉంచి సీల్ చేసి వెంటనే కార్యాలయంలో ఏర్పాటు చేసిన బ్యాలెట్ బాక్సులో వేయాలి.

### తిరస్కరణ

బ్యాలెట్ పేపర్పై ఓటు సరిగా వేయకపోయినా,ధృవీకరణ పత్రం సరిగ్గా పూర్తి చేయకపోయినా ఆ ఓటు తిరస్కరించబడుతుందని తెలిపారు.

### ఓట్ల లెక్కింపు

ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల్లో సాధారణ ఓట్లతో పాటు ఈ పోస్టల్ బ్యాలెట్లను కూడా లెక్కిస్తారని తెలిపారు.“ఎవరూ ఓటు వేయకుండా ఉండకూడదు”అనే నినాదంతో అర్హులైన ప్రతి ఓటరు తమ రాజ్యాంగ హక్కును వినియోగించుకునేలా ఈ పోస్టల్ బ్యాలెట్ విధానం ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వెల్లడించారు.

# గులాబీ జెండా పోయి చేయి గుర్తు వచ్చినా.. దోపిడీ ఆగలేదు: కిషన్‌రెడ్డి



తెలుగు గళం,హైదరాబాద్,07 డిసెంబర్ : పదేళ్ల భారత రాష్ట్ర సమితి పాలనలో తెలంగాణ అప్పుల పాలైందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద భాజపా ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. రెండేళ్ల కాంగ్రెస్ నయవంచన పాలన పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమంలో నెరవేర్చని హామీలను పేర్కొంటూ ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో కేసీఆర్ నియంత పాలన, కుటుంబ పాలన చూశామన్నారు. వారి హయాంలో తెలంగాణ ప్రజలు విసిగి పోయారని చెప్పారు. దీంతో కాంగ్రెస్ మాయ హామీలను నమ్మి ప్రజలు ఓటు వేశారని పేర్కొన్నారు. హస్తం పార్టీ ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారని ప్రశ్నించారు. ఉచిత బస్సు, సన్న బియ్యం తప్ప మరేవీ అమలు కాలేదన్నారు.

“రాష్ట్రంలో గులాబీ జెండా పోయి చేయి గుర్తు వచ్చిందంతే. దోపిడీ మాత్రం ఆగలేదు. ఏ వర్గంలోనూ మార్పు రాలేదు. పది మంది భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. హస్తం పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా 2 లక్షల ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయలేదు? రాష్ట్రంలో భూములు అమ్మకపోతే పథకాలు అమలు చేయలేని పరిస్థితి. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి కుటుంబ పార్టీలే.. అవి అక్రమాలకు పెద్దపీట వేస్తున్నాయి” అని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# లాలాపేటలో రోడ్డు ప్రమాదం.. ఇద్దరి మృతి




తెలుగు గళం, హైదరాబాద్,07 డిసెంబర్: నగరంలోని లాలాపేటలో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. కారు డివైడర్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. మరో ఇద్దరికి తీవ్రగాయాలు కావడంతో వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. యువకులు కీసర నుంచి అల్పాహారం కోసం తార్నాక వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. మృతిచెందిన వారిలో హర్షవర్ధన్ అనే యువకుడు మల్కాజ్‌గిరి వాసిగా సమాచారం.

# హనుమకొండలో పంచాయతి ఎన్నికల హీట్

హనుమకొండ జిల్లాలో మొదటి,రెండో విడత మండలాలకు సంబంధించి సర్పంచ్,వార్డు స్థానాలకు సంబంధించి అభ్యర్థిత్వాలు స్వీకరించినవి, తిరస్కరించినవి,ఉపసంహరించుకున్నవి, ఏకగ్రీవమైనవి, తుది పోటీ లో ఉన్న వివరాలివి.

హనుమకొండ జిల్లాలో మొదటి విడత మండలాలు ( భీమదేవరపల్లి,ఎల్కతుర్తి,కమలాపూర్)

సర్పంచులు –వార్డు స్థానాలు
స్వీకరించిన నామినేషన్లు 496 –1747
తిరస్కరించిన నామినేషన్లు 4 – 13
డుప్లికేట్ నామినేషన్లు 96 –35
చెల్లుబాటు అయ్యే నామినేషన్లు 396 – 1699
ఉపసంహరించుకున్న నామినేషన్లు 127– 207
ఏకగ్రీవంగా ఎన్నికైనవి 5– 153
తుది పోటీలో ఉన్న అభ్యర్థులు 264– 1339

4 గ్రామ పంచాయతీలలో మొత్తం ఏకగ్రీవంగా ఎన్నికైనవి

i. గ్రామ పంచాయతీ వీర్లగడ్డ తండా (మ) భీమదేవరపల్లి
ii. గ్రామ పంచాయతీ గుంటూరుపల్లి (మ) ఎల్కతుర్తి
iii. గ్రామ పంచాయతీ శాంతి నగర్ (మ) ఎల్కతుర్తి
iv. గ్రామ పంచాయతీ కొత్తపల్లి (మ) కమలాపూర్

భీమదేవరపల్లి మండలం లోని గాంధీనగర్ గ్రామ పంచాయతీలో కేవలం సర్పంచ్ పదవి మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికైంది.

రెండో విడత మండలాల్లో ( ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల)

సర్పంచులు, వార్డు స్థానాలకు వచ్చిన నామినేషన్లు, తిరస్కరించబడినవి, ఉపసంహరించుకున్నవి, ఏకగ్రీవంగా ఎన్నికైనవి, పోటీ చేసే అభ్యర్థుల వివరాలు.

సర్పంచులు –వార్డు స్థానాలు
1. అందిన నామినేషన్లు 524– 1834
2. తిరస్కరించబడిన నామినేషన్లు 2 –5
3. డుప్లికేట్ నామినేషన్లు 120 –32
4. చెల్లుబాటు అయ్యే మొత్తం నామినేషన్లు 402 –1797
5. ఉపసంహరించుకున్న నామినేషన్లు 148 –235
6. ఏకగ్రీవంగా ఎన్నికైనవి 6– 120
7. తుది పోటీలో ఉన్నవారు 248– 1442

మొత్తం 5 గ్రామపంచాయతీలలో అన్ని స్థానాలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డాయి.

i. గ్రామ పంచాయతీ కేశవనగర్ (మం) ధర్మసాగర్
ii. గ్రామ పంచాయతీ నర్సింగరావుపల్లి (మం) ధర్మసాగర్
iii. గ్రామ పంచాయతీ కొత్తపల్లి (మం) హసన్ పర్తి
iv. గ్రామ పంచాయతీ బండ తండా (మం) వేలేరు
v. గ్రామ పంచాయతీ చింతల్ తండా (మం)వేలేరు
– గ్రామ పంచాయతీ అర్వపల్లి (మం) హసన్పర్తిలో మాత్రం కేవలం సర్పంచ్ పదవే ఏకగ్రీవమైంది.

- Details of nominations received, rejected, withdrawn, declared uncontested and contested candidates of both Sarpanch and Ward Members as follows.

| Description | Sarpanchas | Ward Members |
|---|---|---|
| 8. No. of Nominations received | 496 | 1747 |
| 9. No. of Nominations rejected | 4 | 13 |
| 10. No. of Nominations duplicate | 96 | 35 |
| 11. Total Valid Nominations | 396 | 1699 |
| 12. Withdrawn Nominations | 127 | 207 |
| 13. Unanimous | 5 | 153 |
| 14. Final Contesting Candidates | 264 | 1339 |

I. 4 GPs, entire body is elected unanimously.
i. Gram Panchayat Veerlagadda Thanda (M)Bheemadevarapally
ii. Gram Panchayat Gunturpally (M)Elkathurthy
iii. Gram Panchayat Shanthi Nagar (M)Elkathurthy
iv. Gram Panchayat Kothapally (M)Kamalapur

- Only office of Sarpanch was unanimous in Gram Panchayat Gandhinagar (M)Bheemadevarapally.

- Details of nominations received, rejected, withdrawn, declared uncontested and contested candidates of both Sarpanch and Ward Members as follows.

| Description | Sarpanchas | Ward Members |
|---|---|---|
| 1. No. of Nominations received | 524 | 1834 |
| 2. No. of Nominations rejected | 2 | 5 |
| 3. No. of Nominations duplicate | 120 | 32 |
| 4. Total Valid Nominations | 402 | 1797 |
| 5. Withdrawn Nominations | 148 | 235 |
| 6. Unanimous | 6 | 120 |
| 7. Final Contesting Candidates | 248 | 1442 |

I. 5 GPs, entire body is elected unanimously.
i. Gram Panchayat Keshavanagar (M)Dharmasagar
ii. Gram Panchayat Narsingaraopally (M)Dharmasagar
iii. Gram Panchayat Kothapally (M)Hasanparthy
iv. Gram Panchayat Banda Thanda (M)Velair
v. Gram Panchayat Chinthal Thanda (M)Velair

- Only office of Sarpanch was unanimous in Gram Panchayat Arvapally (M)Hasanparthy.

# గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై పీవో లకు రెండో విడత శిక్షణ కార్యక్రమం



తెలుగు గళం న్యూస్ హనుమకొండ,07 డిసెంబర్ :హనుమకొండ జిల్లాలోని మొదటి విడతలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించే భమదేవరపల్లి,ఎల్కతుర్తి,కమలాపూర్ మండలాల్లో ప్రొసీడింగ్ అధికారులకు రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం ఆయా మండలాల్లో నిర్వహించారు. భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ లోని రైతు వేదికలో,ఎల్కతుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో, కమలాపూర్ మండలంలోని రైతు వేదికలో ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో హనుమకొండ జిల్లాలోని మూడు మండలాల్లోఈ నెల 11వ తేదీన జరగనున్న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై ప్రిసైడింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు.ప్రిసైడింగ్ అధికారులు చేయాల్సిన బ్యాలెట్ బాక్స్ లను ఓపెన్ సీల్ చేసే విధానం, ఓటింగ్ ప్రారంభానికి ముందు, కౌంటింగ్ పూర్తయ్యాక సీల్ చేసే విధానం,కౌంటింగ్ సమయంలో వ్యాలీడ్,ఇన్ వ్యాలీడ్ ఓట్లను ఎలా గుర్తించాలనే అనే అంశాలపై మాస్టర్ ట్రైనర్లు ప్రిసైడింగ్ అధికారులకు అవగాహన కల్పించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలతో రూపొందించిన కరదీపికను ప్రిసైడింగ్ అధికారులకు అందజేశారు.ఆయా మండలాలల్లో శిక్షణ పూర్తి చేసుకున్న ప్రిసైడింగ్ అధికారులకు అదే మండలంలోని గ్రామపంచాయతీలకు పదో తేదీన కేటాయించబడతారని,అదేరోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఎన్నికల సామగ్రితో సంబంధిత గ్రామపంచాయతీలకు వెళ్తారని శిక్షణ కార్యక్రమంలో తెలియజేశారు. 11వ తేదీన ఉదయం 7 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్, మధ్యాహ్నం రెండు గంటల నుండి ప్రారంభమయ్యే కౌంటింగ్ నిర్వహణ,సర్పంచ్,వార్డు సభ్యులు,ఉప సర్పంచ్ ఫలితాలు,రిసెప్షన్ సెంటర్లో ఎన్నికల సామగ్రి అందజేసే వరకూ విధులు,బాధ్యతలను ప్రిసైడింగ్ అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా భీమదేవరపల్లి, ఎల్కతుర్తి,కమలాపూర్ ఎంపీడీవోలు వీరేశం,విజయ్ కుమార్,బాబు,మాస్టర్ ట్రైనర్లు భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,రామన్న, పృధ్వి,శివకోటి, శ్రీధర్ రెడ్డి, రాజేశ్వరరావు, నవీన్, బ్రహ్మాచారి ,ఇతర అధికారులు పాల్గొన్నారు.



గట్ల నర్సింగాపూర్ లోని రైతు వేదికలో





కమలాపూర్ రైతువేదికలో

సోమవారం,08 డిసెంబర్ ,2025

# సినిమా న్యూస్

## నయన్ మార్పు విలువ కోట్ల పైమాటే



టాలీవుడ్‌లోనే కాదు, సౌత్ సినీ ఇండస్ట్రీ మొత్తంలో అత్యంత ఖరీదైన హీరోయిన్‌గా నయనతార తన స్థానాన్ని పదిలం చేసుకుంది. స్టార్ హీరోలకు ధీటుగా పారితోషికం తీసుకుంటూ ఆమె వార్తల్లో నిలుస్తోంది. చిరంజీవి, బాలకృష్ణ వంటి అగ్ర హీరోలు సినిమాకు 40 నుంచి 50 కోట్లు తీసుకుంటుండగా, నయనతార కూడా వీరితో పోటీ పడుతూ భారీగా సంపాదిస్తోంది. గతంలో నయనతార సినిమాలకు సైన్ చేయడం, షూటింగ్ పూర్తి చేయడానికే పరిమితమైంది. ప్రమోషన్లకు దూరంగా ఉండేది. 'నేనింతే' అంటూ భీష్మించుకుని కూర్చున్న ఈ నటి ఇప్పుడు తన తీరు మార్చుకుంది. ఇక నుంచి నయనతార భారీ స్థాయిలో ప్రమోషన్లలో పాల్గొనడానికి అంగీకరించింది. ప్రమోషన్ల కోసం అదనంగా తీసుకుంటున్న పారితోషికాన్ని (ప్రమోషనల్ టాక్స్) కూడా తన రెమ్యునరేషన్‌లో కలుపుకోవడంతో, ఈ అమ్మడి పారితోషికం ఒక్కసారిగా 15 నుంచి 18 కోట్ల మధ్యకు చేరింది.

గత పదేళ్లుగా సౌత్‌లో అత్యధిక పారితోషికం అందుకుంటున్న నటిగా నయనతార రికార్డు సృష్టించింది. మెగాస్టార్ చిరంజీవితో, గోపీచంద్ మలినేని దర్శకత్వంలో వస్తున్న సినిమాలో బాలకృష్ణ సరసన నటిస్తోంది. నయనతార తన పాత పద్ధతిని పూర్తిగా వదిలిపెట్టింది. ఎంతటి స్టార్ హీరో సినిమా అయినా ప్రమోషన్లకు దూరంగా ఉండే ఈమె ఇప్పుడు మనసు మార్చుకుంది.కొత్త సినిమాలకు సైన్ చేసేటప్పుడే, ప్రమోషన్లకు హాజరు కావాలని ముందే ఒప్పందం చేసుకుంటోంది. చిరంజీవి సినిమా షూటింగ్ ఇంకా మొదలుకాకముందే, నయనతార ఆ చిత్రానికి సంబంధించిన ప్రమోషనల్ వీడియో చేసిందంటే ఆమె ప్రమోషన్ల విషయంలో ఎంత మార్పు వచ్చిందో అర్థమవుతుంది. ఇటీవల, 'మూకుతీ అమ్మన్ 2' ఓపెనింగ్‌కు కూడా నయనతార హాజరైంది. ప్రమోషన్ల ద్వారా తన సినిమాలకు మరింత హైప్ తీసుకురావాలని నిర్ణయించుకున్న నయనతార, ఆ ప్రమోషనల్ వర్క్‌కు తగిన పారితోషికాన్ని కూడా భారీ స్థాయిలో వసూలు చేస్తోంది.

## 'సంక్రాంతికి వస్తున్నాం-2' కోసం రంగంలోకి మరో హీరోయిన్!



టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్ నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' బాక్సాఫీసు వద్ద సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది సంక్రాంతి రేసులో నిలిచిన ఈ మూవీ ఏకంగా రూ. 300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి వెంకీ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. మీనాక్షి చౌదరి , ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించిన ఈ సినిమా ప్రేక్షకుల్లో మంచి రెస్పాన్స్‌ను దక్కించుకుంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చి భారీ విజయాన్ని సాధించింది. ఇక ఈ సినిమాకు సీక్వెల్ కూడా రాబోతున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు.

ఇక ఇప్పుడు 'సంక్రాంతికి వస్తున్నాం-2' తెరకెక్కించే పనిలో నిర్మాతలు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం వెంకటేష్ త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో రాబోతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ షూట్‌లో పాల్గొంటుండగా.. అది అయిపోగానే.. ఈ సీక్వెల్‌లో జాయిన్ కానున్నట్లు టాక్. ఇందుకు సంబంధించిన షూటింగ్ వచ్చే ఏడాది జూన్‌లో ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. 2027 సంక్రాంతి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని అనిల్ రావిపూడి ప్లాన్ చేస్తున్నారట.

ఇక మొదటి పార్ట్‌లో వెంకటేష్ కామెడీ, అనిల్ రావిపూడి టేకింగ్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఇక ఇప్పుడు సీక్వెల్‌లో కూడా అదే మ్యాజిక్ రిపీట్ కానుందట. 'సంక్రాంతికి వస్తున్నాం-2' సినిమాలో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్‌తో పాటు మరో హీరోయిన్ జాయిన్ కాబోతుందని టాక్. ఇందులో నిజమెంత అనేది తెలియనప్పటికీ ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అంచనాలను పెంచుతున్నాయి. అలాగే ఆమె ఎవరా అనే ఆసక్తి పెరిగింది.

## ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి

### బిగ్ అప్డేట్..ఇక ఫ్యాన్స్ కు పండగే




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గురించి తెలియని వారు ఉండరు. రాజకీయాల్లో కొనసాగుతూనే, ఇటు సినిమాల్లో కూడా రాణిస్తున్నారు. ఏడాదికి కనీసం ఒక్క సినిమా అయినా రిలీజ్ చేసేలా ప్లాన్ చేసుకుంటున్నారు పవన్ కళ్యాణ్. దానికి తగ్గట్టుగానే పవన్ కళ్యాణ్ చేతిలో చాలా సినిమాలే ఉన్నాయి. అయితే అలాంటి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం హరీష్ శంకర్ దర్శకత్వంలో వస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ మూవీలో నటిస్తున్నారు. ఈ మూవీలో పోలీస్ ఆఫీసర్ గా పవన్ కళ్యాణ్ కనిపించనుండగా, శ్రీ లీల, రాశి ఖన్నా హీరోయిన్ గా మెరుస్తున్నారు.

మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని, రవిశంకర్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. గబ్బర్ సింగ్ రేంజ్ లో ఈ సినిమా ఉంటుందని అంచనా వేస్తున్నారు. దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమా ఏప్రిల్ 2026 లో రిలీజ్ కానుంది అట. అయితే అలాంటి ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి తాజాగా కీలక అప్డేట్ వచ్చింది. ఇవాళ సాయంత్రం 5:35 నిమిషాలకు బిగ్ అప్డేట్ ఇవ్వబోతున్నట్లు మైత్రీ మూవీ మేకర్స్ అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ సినిమా టీజర్ రిలీజ్ కానున్నట్లు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఈ అప్డేట్ తో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కూడా ఖుషి గా కనిపిస్తున్నారు.

## న్యూ లుక్ లో జూనియర్ ఎన్టీఆర్



టాలీవుడ్ అగ్ర హీరో జూనియర్ ఎన్టీఆర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తన తాత సీనియర్ ఎన్టీఆర్ వారసత్వాన్ని అందిపుచ్చుకొని ఇండస్ట్రీలో అడుగుపెట్టి తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నాడు. మాస్, క్లాస్, లవర్ బాయ్ ఇలా అనేక పాత్రల్లో ఒదిగి ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ హీరోగా మారిపోయారు జూనియర్ ఎన్టీఆర్. ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత జూనియర్ ఎన్టీఆర్ క్రేజ్ ప్రపంచ స్థాయికి వెళ్ళింది. అయితే అలాంటి జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ లాంటి సక్సెస్ ఫుల్ దర్శకుడితో సినిమా చేస్తున్నారు. వీరిద్దరి కాంబినేషన్ లో డ్రాగన్ అనే సినిమా వస్తోంది. ఈ సినిమాకు ఇంకా టైటిల్ ఫైనల్ కాకపోయినా డ్రాగన్ అని ప్రచారం అయితే సాగుతోంది. అయితే ఈ సినిమా కోసం జూనియర్ ఎన్టీఆర్ చాలా స్లిమ్ గా మారిపోయారు. వన్డేల్లో నిలదొక్కుకునేందుకు రోహిత్ శర్మ ఎలా కష్టపడుతున్నారో ?, డ్రాగన్ సినిమా కోసం కూడా చాలా కష్టపడ్డారట జూనియర్ ఎన్టీఆర్. ఇక తాజాగా సన్నగా మారిన ఎన్టీఆర్ లుక్స్ వైరల్ గా మారాయి. ఈ ఫోటోలు వైరల్ గా మారాయి. ఈ ఫోటోలపై ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. స్పెట్స్ పెట్టుకొని సోఫాలో కూర్చున్న ఫోటో చూసి బాగుందని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ మూవీ కొత్త షెడ్యూల్ నేటి నుంచి ప్రారంభం కాబోతున్నట్లు సర్కిల్ లో వార్తలు వైరల్ అవుతున్నాయి.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.